# సంక్షేమం -అభివృద్ధి లక్ష్యంగా జగనన్న పరిపాలన : ఎంపీ అవినాష్ రెడ్డి



వివరాలు 4లో

నేటి దినపత్రిక
సూర్య
17 వ వసంతంలోకి
వైయస్సార్ కడప జిల్లా / అన్నమయ్య జిల్లా
మంగళవారం 12 డిసెంబర్ 2023 : పేజీలు 14

## రెండు మూడు రోజుల్లోగా మంగపేట వాసులకు పునరావాస సహాయం మంజూరు

### - కలెక్టర్ గిరీష పి.ఎస్



రాజంపేట ప్రతినిధి మేజర్ న్యూస్ : ఊరు అంటే ఉమ్మడి కుటుంబంగా ఉండాలి. ప్రజలందరూ సహకరిస్తే రెండు మూడు రోజుల్లోగా కాపుపల్లె వాసులకు పునరావాస సహాయం మంజూరు చేస్తామని జిల్లా కలెక్టర్ గిరీష పి.ఎస్ తెలిపారు. సోమవారం మంగంపేట ఆర్ అండ్ ఆర్ 5లో భాగంగా పునరావాసం నిమిత్తం ఏర్పాటు చేసిన లేఅవుట్లో ఇండ్ల స్థలాల కేటాయింపు అంశంపై గ్రామస్తులతో కాపుపల్లిలో జిల్లా కలెక్టర్ గ్రామసభను నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ మంగంపేట ఆర్ అండ్ ఆర్ 5లో భాగంగా హరిజనవాడ, అరుంధతివాడ, కాపు పల్లి వాసులకు సహాయ పునరావాసం కింద ఇళ్లస్థలాల కేటాయింపుకు లేఅవుట్‌వేయడం జరిగింది. ఇందులో హరిజనవాడ, అరుంధతి వాడ వాసులు పూర్తిగా సహకరించి తమ అంగీకారం తెలియజేయడంతో మిగతా 2లో

## టిడిపి నేతల ఓట్లు తొలగింపునకు వైకాపా కుట్ర



### - ఓటమి భయంతో వైసీపీ నాయకుల అడ్డదారులు - బత్యాల

### - మార్పులు, తొలగింపులపై ఆర్డీవోకు ఫిర్యాదు

రాజంపేట ప్రతినిధి మేజర్ న్యూస్: సోమవారం బత్యాల భవన్ లోని తెలుగు దేశం పార్టీ నియోజకవర్గ కార్యాలయం నందు ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ టిడిపి మైనారిటీ సెల్ పట్టణ ప్రధాన కార్యదర్శి మరియు బూత్ కన్వీనర్ అయిన ఎస్.కె అబ్దుల్ కరీం ఓటరు లిస్టులో తన తండ్రి పేరుమార్చి తనను ఏజెంట్‌గా కూర్చొనివ్వకుండా వైసీపీ నాయకులు అడ్డుకునే ప్రయత్నం చేయాలనుకుటుంన్నారని ఆరోపించారు.బూత్ కన్వీనర్ సంతకంకూడా లేకుండా మార్పులు-చేర్పులను అధికారులు ఎలా అంగీకరించారో తెలపాలని ప్రశ్నించారు.లిక్రియాశీలకంగా వ్యవహరించే తమ కార్యకర్తలను ఎన్నికల వ్యవహారాల నుంచి దూరం చేసే ప్రయత్నం చేస్తున్నారని, తమను అడ్డుకునే కొద్దీ తాము మరింత ఉత్తేజంగా పుంజుకుంటామని ఆత్మవిశ్వాసం వ్యక్తం చేశారు. వైసిపి ఆటలు ఇక సాగవని., రానున్నది టిడిపి ప్రభుత్వ మేనని ధీమా వ్యక్తం చేశారు.వైసీపీ నేతల వికృతి చేష్టలు మితిమీరుతున్నాయని, రాజంపేట పురపాలక పరిధిలోనే సుమారు 600 ఓటర్లకు డబుల్ ఎంట్రీలు క్రింద ఆన్లైన్ చేశారని కానీ వారు ఎవ్వరూ రెండు ఓట్లు కలిగి లేరని, అవన్నీ టీడీపీ నాయకులు, కార్యకర్తలవేనని బత్యాల తెలిపారు.లిఅబ్దుల్ కరీం తండ్రి పేరు మార్చడం, పట్టణ పరిధిలో డబుల్ మిగతా 2లో

## రాష్ట్రంలో నేరాలు తగ్గాయి : డిజిపి

**-రూ.3.50 కోట్లతో డి ఎస్ పి, ట్రాఫిక్ పోలీసు స్టేషన్ ల నూతన కార్యాలయ అధునాతన భవనాలను ప్రారబించిన డిజిపి రాజేంద్ర నాథ్ రెడ్డి, ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి, డిఐజి సెంథిల్ కుమార్, జిల్లా కలెక్టర్ గిరీష పి.ఎస్, ఎస్పి కృష్ణారావులు**



అన్నమయ్య బ్యూరో, మేజర్ న్యూస్: అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటిలో జిల్లా, డివిజన్‌స్థాయి కార్యాలయాలకు స్థలాల కేటాయింపు, అధునాతన భవనాల నిర్మాణంలోనూ, శాంతి భద్రతల పరిరక్షణ, రోజు రోజుకు పెరుగుతున్న ట్రాఫిక్ నియంత్రణకు ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి అందిస్తున్న సహకారం అభినందనీయమని డిజిపి రాజేంద్రనాథ్ రెడ్డి అన్నారు. రూ 3.50 కోట్లతో నిర్మించిన ట్రాఫిక్ పోలీసు స్టేషన్, డిఎస్పి నూతన కార్యాలయ అధునాతన భవనాలను ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి, డిజిపి రాజేంద్ర నాథ్ రెడ్డి,డిఐజి సెంథిల్ కుమార్, జిల్లా కలెక్టర్ గిరీష పి.ఎస్, ఎస్పి కృష్ణారావులు ప్రారంభించారు. సోమవారం సాయంత్రం స్టేట్ గెస్ట్‌హౌస్‌కు చేరుకున్న డిజిపికి ఎంఎల్ఏ శ్రీకాంత్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ బాషలు ఆత్మీయ స్వాగతం పలికారు. తొలుత చిత్తూరు రహదారి మార్గంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎదురుగా 1.14 ఎకరాల విస్తీర్ణంలో రూ 2 కోట్ల నిధులతో నిర్మించిన ట్రాఫిక్ పోలీసు స్టేషన్ భవనాన్ని ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి, డిజిపి రాజేంద్రనాథ్ రెడ్డి, మిగతా 2లో




సూర్య
www.suryaa.com
మంగళవారం
12 డిసెంబర్ 2023

# నాదెండ్ల మనోహర్ ను అక్రమంగా అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం

### -రాజంపేట నియోజకవర్గం జనసేన పార్టీ సమన్వయ కర్త అతికారి దినేష్



**రాజంపేట ప్రతినిధి మేజర్ న్యూస్ :** జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల చైర్మన్ నాదెండ్ల మనోహర్ అక్రమ అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నామని జనసేన పార్టీ రాజంపేట నియోజకవర్గ సమన్వయ కర్త అతికారి దినేష్ అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విశాఖ టైకూన్ కూడలి సమస్యపై నిరసన తెలుపుటకు నాదెండ్ల మనోహర్ బయలుదేరగా పోలీసులు అడ్డుకోవడం అరెస్ట్ చేయడం అప్రజాస్వామికమన్నారు. అక్రమ అరెస్టులు చేయడం ఈ ప్రభుత్వానికి సిగ్గు చేటునన్నారు. జనసేన పార్టీ నాయకులు నాదెండ్ల మనోహర్ ఆధ్వర్యంలో శాంతియుతంగా ట్రాఫిక్ అంతరాయం కాకుండా నిరసన కార్యక్రమాన్ని చేపట్టుతామని ఎంత చెప్పిన పోలీసు ఉన్నతాధికారులు వినక అక్రమ అరెస్టులు చేయడం జరిగిందన్నారు. ప్రజాస్వామ్యంలో నిరసనలు తెలిపే హక్కు కూడా మాకు లేదా? అంటూ ప్రశ్నించారు. నాదెండ్లని అరెస్టు చేయడం చాలా దారుణమన్నారు. నాదెండ్ల మనోహర్ అక్రమ అరెస్టును తీవ్రంగా ఖండిస్తూ వెంటనే విడుదల చేయాలని రాజంపేట నియోజకవర్గం జనసేన పార్టీ సమన్వయ కర్త అతికారి దినేష్ డిమాండ్ చేశారు.

# నిరుపయోగంగా ఉన్న చేతిపంపులు

### - పట్టించుకోని అధికారులు



**కాశినాయన, మేజర్ న్యూస్:** కాశి నాయన మండలంలో మండల పరిధిలో ఉన్నటువంటి కోడిగుడ్లపాడు, అమగంపల్లె పాపిరెడ్డి పల్లె కొండపేట హరిజనవాడ ఇలా ఇలా మరెన్నో గ్రామాలలో కూడా చేతిపంపులు పనిచేయక ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్న ఆ సమస్యల గురించి అధికారులకు చెప్పుకుందాం అన్నప్పటికీ సమస్యలను ఎన్నిసార్లు వారి దృష్టికి తీసుకు వచ్చినప్పటికీ తప్పక చేస్తామని చెబుతున్నారు తప్ప వాటిని పట్టించుకోవడం లేదు కాబట్టి ప్రజలు చాలా బాధలు పడుతూ ఇబ్బందులను పడుతూ బాధను వెలబుచ్చారు ఇలా ఉంటే వారి యొక్క తమ జీవన చాలా కష్టతరంగా మారుతుందని అధికారులు ఇప్పటికైనా కూడా తక్షణమే నిర్వర్తించాలని లేకపోతే అనేక ఇబ్బందులు ఎదుర్కోవలసి వస్తుందని ప్రభుత్వాలు ప్రభుత్వ విధానాలు ప్రభుత్వ అధికారులు అందరూ కూడా ప్రజల యొక్క అభివృద్ధికి తోడ్పడాలి కానీ ప్రజల యొక్క దీనస్థితికి దిగజారే విధంగా ఉండకూడదని వారి ఉద్వేగపూరితంగా వివరించారు వీటికి సంబంధించినటువంటి మండల స్థాయిలో ఉన్నటువంటి ఆర్డబ్ల్యూఎస్ ఏఈ సందీప్ తప్పకుండా దృష్టిలో ఉంచుకొని సమస్యలను తొందరగా పరిష్కరించాలని మండల పరిధిలోనే గ్రామ ప్రజలు తెలియజేశారు.

# విద్యార్థినులకు అనీమియాపై అవగాహన కార్యక్రమం




**పులివెందుల మేజర్ న్యూస్:** పులివెందులలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో సోమవారం ఎన్.ఎస్.ఎస్. ఆధ్వర్యంలో విద్యార్థినులకు అనీమియాపై అవగాహన కార్యక్రమం నిర్వహించారని కళాశాల ప్రిన్సిపాల్ డా. బి. శ్రీనివాసులు తెలిపారు. ఈ సంధర్భంగా విద్యార్థినులకు రక్త పరీక్ష చేసి అనీమియా సమస్యను ఎదుర్కొంటున్న వారికి వివిధ పోషకాలు కలిగిన ఆహారాన్ని తీసుకోవాలని, తద్వారా ఆరోగ్యాన్ని పొందాలని తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ఎల్.సుధీర, పి.ఆర్.ఒ.డా.సి.బాల నారాయణ, ఎన్.ఎస్.ఎస్.పి.ఒ.యు. శ్రీనీత, డా.కె.విజయలక్ష్మి, ఎన్.శ్రీనివాసరెడ్డి, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది మరియు విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ వాలీబాల్ క్రీడాకారుడు షేక్ జాకీర్ హుస్సేన్ మృతి



**పీలేరు మేజర్ న్యూస్:** పీలేరు పట్టణానికి చెందిన సీనియర్ స్టాంప్ వెండర్ మరియు జాతీయ స్థాయి వాలీబాల్ క్రీడాకారుడు షేక్ జాకీర్ హుస్సేన్ (60) ఆదివారం అర్ధరాత్రి మృతి చెందాడు. వీరు గత ఏడాదిగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. గత నాలుగు రోజుల నుండి తిరుపతి సిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆదివారం రాత్రి మృతి చెందాడు. మృతుడు జాకీర్ వాలీబాల్ జూనియర్స్ విభాగంలో జాతీయస్థాయిలో రాణిస్తున్నప్పుడు పీలేరు పట్టణానికి వాలీబాల్ క్రీడ మాతృ క్రీడగా వెలుగొందింది. వీరికి బార్య, ముగ్గురు కుమారులు ఉన్నారు. ఇతని మృతికి సంతాపంగా సీనియర్ జర్నలిస్ట్ పఠాన్ జాకీర్, షేక్ హాఫీజుల్లా, సామాజికవేత్త జానం గంగిరెడ్డి, క్రీడాకారులు మల్లెల మస్తాన్, డెకరేషన్ రమణ, ఆరిఫ్, అంజు, స్టాంప్ వెండర్ల సంఘం నాయకులు నరసింహారెడ్డి, షేక్ మస్తాన్ సాహెబ్, పి.వి రమణ, వి.చలపతి, భాస్కర్ రెడ్డి, పి.రామచంద్రయ్య, టి.లోకనాథం, ఎస్.సత్తార్, ఎస్.రజాక్, సురేంద్ర రెడ్డి, ఎం.జాఫర్, కే.సదాశివరెడ్డి, విశ్రాంత ఉపాధ్యాయుడు రామ్మూర్తి, స్థానిక సబ్ రిజిస్టర్ కార్యాలయ అధికారులు, సిబ్బంది, దస్తావేజుల లేఖరులు తమ ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.

# రాష్ట్రంలో నేరాలు తగ్గాయి : డిజిపి

**(మొదటి పేజీ తరువాయి)**జిల్లా కలెక్టర్ గిరీషలు ప్రారంభించారు. ట్రాఫిక్ పోలీసు స్టేషన్ లోని అన్ని గదులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చెసారు. అనంతరం కడప రహదారి మార్గంలో స్టేట్ గెస్ట్ హౌస్ పక్కన 1.50 ఎకరాల విస్తీర్ణంలో రూ.1.50 నిధులుతో నిర్మించిన డి ఎస్ పి కార్యాలయం, రెసిడెన్స్‌ను వారు ప్రారంభించారు. రాష్ట్రంలో నేరాలుతగ్గాయి రాయచోటిలో ట్రాఫిక్ పోలీసుస్టేషన్, డిఎస్పి కార్యాలయాల నిర్మాణాలను సుందరంగా నిర్మించారు. డిజిపి రాజేంద్ర నాథ్ రెడ్డి రాష్ట్రంలో నేరాలు తగ్గుముఖం పట్టాయని డిజిపి రాజేంద్ర నాథ్ రెడ్డి అన్నారు. రాయచోటిలో ట్రాఫిక్ పోలీసు స్టేషన్, డిఎస్పి కార్యాలయాల నిర్మాణాలను సుందరంగా నిర్మించారని కితాబునిచ్చారు.

**రాయచోటి పట్టణంలో రెండవ పోలీసు స్టేషన్ ను ఏర్పాటు చేయండి :డిజిపిని కోరిన ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి**

జనాభా పెరుగుతున్నా దృష్ట్యా రాయచోటి పట్టణంలో రెండవ పోలీసు స్టేషన్‌ను ఏర్పాటుచేయాలని డిజిపి రాజేంద్ర నాథ్ రెడ్డిని ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి కోరారు. ఇందుకు డిజిపి సానుకూలంగా స్పందిస్తూ ప్రతిపాదనలు సిద్ధం చేయాలని పోలీసు అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కడప ఎస్పి సిద్దార్థ్ కౌశిల్, తిరుపతి ఎస్ పి పరమేశ్వర్ రెడ్డి, ఏఎస్పి డా రాజ్ కమల్, డిఎస్పి లు మహబూబ్ బాష, కేశప్ప, ఏఆర్ డీఎస్పి మహబూబ్ బాష, సిఐలు సుధాకర్ రెడ్డి, తులసీ రామ్‌లు, మార్కెట్ కమిటీ చైర్మన్ వండాడి వెంకటేశ్వర్లు, డిసిఎంఎస్ మాజీ చైర్మన్ ఆవుల విష్ణువర్ధన్ రెడ్డి, సర్పంచుల సంఘ అధ్యక్షుడు చిదంబర్ రెడ్డి, మాజీ జెడ్ పి టిసి గొర్ల ఉపేంద్రా రెడ్డి, జెడ్ పి టిసి మాసన వెంకట రమణ, గాలివీడు మండల కన్వీనర్ యదుభూషణ్ రెడ్డి, కాంట్రాక్టర్లు శివమల్ రెడ్డి, శంకర్ రెడ్డి, నాయకులు



ఆసీఫ్ అలీఖాన్, ఫయాజ్ అహమ్మద్, బిసి సెల్ విజేసిస్ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



# పునరావాస సహాయం మంజూరు



**(మొదటి పేజీ తరువాయి)**వారికి ఇప్పటికే పునరావాసం ఆర్థిక సహాయాన్ని అందజేయడం జరిగింది. కాపుపల్లిలో ప్రజలందరూ ఒక అవగాహనకు రాకపోవడం వల్ల లేఅవుట్ లో ఇళ్ల స్థలాల కేటాయింపు జరగలేదు. ఈ అంశానికి సంబంధించి కాపుపల్లి వాసులతో ఇప్పటికే ఒకటికి పదిసార్లు సమావేశాలు నిర్వహించినా చిన్న చిన్న అపోహలతో వారందరూ ఒక అవగాహనకు రాకపోవడంతో సమస్య ఇంకా పరిష్కారం కాలేదు. కాపుపల్లి వాసులకు మంచి సహాయ పునరావాసం కల్పించడానికి అధికారులందరూ సహకరిస్తున్నారు. అలాంటప్పుడు మీరు కూడా వారికి సహకరించాలి. గ్రామంలో ఇప్పటికే 252 మంది తమ అంగీకారం తెలియజేస్తూ సంతకాలు చేశారు. ఇంకను 70 నుంచి 75 మంది తమ అంగీకారం తెలియజేయాల్సి ఉంది. ఇందులో మీకు ఏమైనా సమస్యలు ఉంటే తెలియజేయాలన్నారు. సమస్య పరిష్కారానికి కాపుపల్లి వాసులందరూ ఉమ్మడిగా కలిసి రావాలని కలెక్టరు కోరారు. ఈ సందర్భంగా ఆర్ అండ్ ఆర్ 5లో పునరావాస ఇండ్ల స్థలాల కేటాయింపులో కాపుపల్లి వాసులతో కలెక్టరు ఓపికతో సుదీర్ఘంగా చర్చించడం జరిగింది. పలు దఫాలుగా చర్చించిన పిదప కేటాయించిన లేఔట్ లో ఇళ్ల స్థలాలు తీసుకోవడానికి గ్రామస్తులు అంగీకారం తెలియజేయడం జరిగింది. సమస్య పరిష్కారానికి కృషి చేసిన నాయకులను మరియు గ్రామస్తులను కలెక్టర్ అభినందించారు. తాసిల్దార్ కు తమ అంగీకార పత్రాలు అందజేయాలని గ్రామస్తులకు కలెక్టర్ సూచించారు. రెండు మూడు రోజుల్లోగా కాపుపల్లె వాసులకు ఓటిఎస్ క్రింద పునరావాస సహాయం, అలాగే స్ట్రక్చర్లకు కూడా వెంటనే ఆర్థిక సహాయం మంజూరు చేయడం జరుగుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాజంపేట ఆర్డిఓ రామకృష్ణారెడ్డి, ఎమ్మార్వో రాం పుల్లారెడ్డి, ఏపిఎండిసి అధికారులు, కాపుపల్లి గ్రామ నాయకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# టిడిపి నేతల ఓట్ల తొలగింపునకు వైకాపా కుట్ర

**(మొదటి పేజీ తరువాయి)**ఎంట్రీలుపై పాత్రికేయుల సమావేశానం తరం కార్యకర్తలతో కలిసి బత్యాల ఆర్డిఓ రామకృష్ణారెడ్డికి ఫిర్యాదు చేశారు. డబుల్ ఎంట్రీలకు సంబంధించిన కొన్ని ఆధారాలు ఆర్డిఓకు చూపగా వీటిపై చర్యలు తీసుకుంటామని., ఓటర్ లిస్ట్ అవకతవకలపై ఆధారాలతో వస్తే పరిశీలించి ఖచ్చితంగా చర్యలు తీసుకుంటామనిఆర్డీవో రామకృష్ణారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ చెన్నూరు సుధాకర్, లీగల్ సెల్ పార్లమెంట్ అధ్యక్షుడు తరిగోపుల లక్ష్మీనారా యణ, పట్టణ అధ్యక్షుడు దగ్గుపాటి సుబ్రహ్మ ణ్యం నాయుడు, గన్నే సుబ్బనర్సయ్య నాయుడు, మండెం అబూబకర్, ఎస్సీ సెల్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ మందా శ్రీనివాసులు, రేవూరి నరసింహ, క్లస్టర్ ఇన్చార్జిలు కొల్లి రెడ్డయ్య నాయుడు, మిరియాల నాగజ్యోతి, ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షుడు జడ శివకుమార్, బూత్ కన్వీనర్లు చేరి బాలాజీ, మల్లెం నరేష్, జనసేన నేతలు రామా శ్రీనివాసులు, చేంగారి శివకుమార్, అబ్బిగారి గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# నారాయణ తపోవన ఆశ్రమంలో వనభోజన కార్యక్రమం

**చిట్వేలి మేజర్‌న్యూస్:** అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం మండల కేంద్రానికి 7 కిలోమీటర్ల దూరంలో చిట్వేలి రాపూర్ రోడ్డు తిమ్మాయిపాలెం క్రాస్ రోడ్డు వద్ద ఏర్పడిన నారాయణ తపోవన ఆశ్రమం నందు వనభోజన కార్యక్రమాన్ని పురస్కరించుకుని రాజుగుంట వాసి మాదినేని కనకరాజు 200మంది భక్తులకుఉదయం టిఫిన్ మధ్యాహ్నం అన్నదానం చేయడం జరిగింది ఉదయమునుండే రామచంద్రయ్య గురువుల వారిచే ఇక్కడ భగవద్గీత పారాయణం ని కార్తీక మాసాన్ని పురస్కరించుకుని స్వామి వారికి అభిషేక జరిగాయి మాదినేని కనకరాజు మాట్లాడుతూ కార్తీక సోమవారాలలో అన్నదానం చేయాలని సంకల్పించి గౌరవ తాసిల్దార్ కార్యక్రమానికి ఆహ్వానించడం జరిగిందని ఆమె మంచి హృదయముతో కార్యక్రమానికి వచ్చి స్వామిని దర్శించుకోవడంతోపాటు అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించడం చాలా సంతోషకరమైన విషయమని ఆయన తెలియజేశారు నారాయణ తపోవన ఆశ్రమ నాగేశ్వరమ్మ నిర్వహణ బాధ్యతను చాలా గొప్పగా నిర్వహిస్తుందని నారాయణమ్మ తన యావదాస్తిని ధారాబోసి ఇక్కడ ఆశ్రమాన్ని నిర్మించిందని రాజు గుంట కనకరాజా శత్రువులకు కూడా హాని చేయని మనస్తత్వమని ప్రస్తుతం ఉన్న రాజకీయాలలో ఇలాంటివారు అరుదుగా ఉంటారని కొంతమంది నటించడంలో ప్రేమను చూపించడంలో ప్రజలను నమ్మించడంలో ఆ రీతేరి ఉంటార నీప్రజలు వారితోజాగ్రత్తగా ఉండలనిహెచ్చ రిస్తున్నారు ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ సీపీ రాష్ట్ర ఎస్ఎస్ఎల్ కార్యదర్శి లింగం లక్ష్మీకర్ మండల ఎంఆర్పిఎస్ అధ్యక్షులు మంద నాగేశ్వర మాదినేని నారాయణ కునపల్లి శివకుమార్ సిఆర్పి చంద్ర శేఖర్ వెంకట సుబ్బయ్య మాదినేని నాగ లక్షమ్మ మల్లీశ్వరి జగదీశ్వరి తదితరులు పాల్గొన్నారు చంగల్ రాజు వెంకటరమణ రాజు మొదలగువారు కూడా కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయడం జరిగింది



## నాదేండ్ల మనోహర్ అక్రమ అరెస్టును ఖండించిన జనసైనికులు




**పీలేరు రూరల్ మేజర్ న్యూస్:** జనసేన పార్టీ నాదెండ్ల మనోహర్ను అక్రమంగా విశాఖపట్నంలో అరెస్టు చేయటం అన్యాయమని ఉమ్మడి చిత్తూరు జిల్లా కార్యదర్శి కలపరవి పీలేరు నియోజకవర్గం జనసేన పార్టీ నాయకులు తీవ్రంగా ఖండించడం జరిగింది. ఈ సందర్భంగా కలప రవి మాట్లాడుతూ ఈ ప్రభుత్వానికి పోయే కాలము దగ్గర పడింది ఇలాంటి నీచమైన అక్రమంగా మా నాయకులను అరెస్టు చేయటం ఎంతవరకు సమంజసం ఇలాంటి అరెస్టులకు మా జనసేన పార్టీ భయపడదని అతి తొందరలోనే జనసేన పార్టీ రాష్ట్ర ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెబుతుందని వెంటనే నాదెండ్ల మనోహర్ ను విడుదల చేసి క్షమాపణలు చెప్పాలని లేని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు తెలియజేస్తామని కలప రవి అన్నారు. ఈ కార్యక్రమంలో పీలేరు మండల అధ్యక్షుడు మోహన్ కృష్ణ కే.వీ పల్లి మండల అధ్యక్షుడు మహేష్, పీలేరు ఉపాధ్యక్షుడు గురుమోహన్ ధన శేఖర్ ప్రధాన కార్యదర్శి గజేంద్ర పవన్ కార్యదర్శులు నవీన్ హరీష్, షఫీ, గాయత్రి,వాయల్పాడు అధ్యక్షులు పూల ప్రభాకర్, చిరు యువత అధ్యక్షుడు గౌస్ బాషా పాల్గొన్నారు.

## గాలి వానకు దెబ్బతిన్న పాఠశాల



**కడప సెవెన్ రోడ్స్ మేజర్ న్యూస్:**కొద్దిరోజుల క్రితం కురిసిన భారీ వర్షాలు,పెనుశగాలులకు జిల్లాలో పంటలు ,పండ్ల తోటలు ,రోడ్లు ,విద్యుత్ స్తంభాలేఅ భవనాలు కూడా కూలిపోయి దెబ్బతిన్నాయి కూలిపోయాయి కడప నగరం మామిళ్లపల్లెలో ఉన్న ఓ పాఠశాల భవనం పై ఉన్న పాఠశాల భవనంపై ఇటీవల కురిసిన భారీ వర్షాలు గాల్లో కు చెట్టు కూలిపోవడం గాలికి పోవడంతో ఆ పాఠశాల బాగా దెబ్బతింది కడప నగరం మామిళ్ళపల్లి లో ఉంటున్న సెవెంత్ డే స్కూల్లో ఈ ఘటన చోటుచేసుకుంది కారణంగా చెట్టు క్లాస్ రూమ్ పై పడటం తో నష్టం జరిగింది మేకులు రేకులు దెబ్బతిన్నాయి .

## రోడ్డు ప్రమాదంలో మహిళకు తీవ్రగాయాలు

**పెద్దమండ్యం, మేజర్ న్యూస్:** పెద్దమండ్యం మండలంలోని బండ్రేవు పంచాయితీ మందలవారిపల్లికి చెందిన పెద్దన్న భార్య రాజమ్మ(57) సోమవారం తన వ్యవసాయ బోరు వద్దకు వెళ్లి తిరిగి సాయంత్రం ఇంటికి కొడుకుతో కలసి ద్విచక్ర వాహనంలో వస్తుండగా మందలవారిపల్లి వద్దకు రాగానే ప్రమాదవశాత్తు ద్విచక్ర వాహనంపై నుండి కిందపడి అపస్మారకస్థితికి చేరుకుంది. స్థానికులు గమనించి 108 వాహనంలో మదనపల్లి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## ట్రాఫిక్‌తో ఇబ్బందులు పడుతున్న నగర ప్రజలు




**కడప మేజర్ న్యూస్:**కడప నగరంలో సర్కిల్స్ పనులు జరుగుతున్న సందర్భముగా ట్రాఫిక్ గురించి ఇబ్బందులు పడుతున్న ప్రజలు మరియు కాలేజీ స్కూల్ విద్యార్థులు సమయానికి ఇంటికి పిల్లలు స్కూల్ నుంచి కాలేజీ నుంచి చేరడం లేదని తల్లిదండ్రులు భయంతో గురి అవుతున్నారు ఎందుకంటే కడపలో ట్రాఫిక్కు సమస్యలు చాలా ఉన్నాయి అంటూ మరియు సరియైన దారి ఇంటికి లేదు కడప చుట్టూ పక్కనుంచి తిరిగి పోవాలి ఇంటికి అంటే గంటసేపు అవుతుంది అందువలన తల్లిదండ్రులు భయంతో గురి అవుతున్నారు. నగరంలో ట్రాఫిక్ అన్ని బండ్లు ఒకేసారి నిలబడి ఉంటే అప్పుడు ట్రాఫిక్కు సంబంధించిన వాళ్ళు అధికారులు గాని సిబ్బంది గాని వచ్చి అప్పుడు ట్రాఫిక్కు క్లియర్ చేసినంతవరకు ముందుకు సాగడం లేదు అని ప్రజలు ఒకరి ఒకరు చెప్పుకుంటున్నారు,

## రాష్ట్ర డీజీపీని ఆహ్వానించిన పంజం సుకుమార్ రెడ్డి

**రైల్వే కోడూరు మేజర్ న్యూస్ :** కోడూరు మండలం అనంతరాజుపేట తంబిల్లవారిపల్లె సోమవారం రైల్వే కోడూరు మీదుగా పోతున్న రాష్ట్ర డిజిపి రాజేంద్రనాథ్ రెడ్డిని సీఎం ముఖ్య సలహాదారులు రక్కాసి ధనుంజయ రెడ్డి ఆహ్వానం మేరకు తన సొంత గ్రామమైన తంబిల్లవారిపల్లె గ్రామంలో ఉన్న సత్తెమ్మ తల్లి దర్శనానికి ఆహ్వానం పలుకుతూ, శాలువాతో ,పూలమాలతో అన్నమయ్య జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ పంజం సుకుమార్ రెడ్డి ఘనంగా సత్కరించారు. ఏపీ టూరిజం డైరెక్టర్ వత్తలూరు సాయి కిషోర్ రెడ్డి, చిట్వేల్ మండల కన్వీనర్ శ్రీనివాసులు రెడ్డి, జడ్పిటిసి పాలింకోట రత్నమ్మ చంద్ర, డైరెక్టర్ ప్రశాంతి రమేష్ స్థానిక సర్పంచ్ సుబ్రహ్మణ్యం, ఎంపీటీసీ జనార్దన్ రాజు, గురువి రెడ్డి, స్థానిక గ్రామస్తులు ముక్కా నారాయణరెడ్డి వత్తలూరు కరుణాకర్ రెడ్డి శ్రీకాంత్ రెడ్డి రాజారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## పోలీసుల పైనే దాడులు జరుగుతుంటే ఇంకా సామాన్య ప్రజల పరిస్థితి ఏంటి

**-దాడులను ఖండించిన టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి మన్సూర్ అక్బర్**



**కడప మేజర్ న్యూస్:** కడపలో పోలీసుల మీదే దాడి జరిగితే పోలీసులకే రక్షనే లేదు పోలీస్ శాఖ సామాన్య ప్రజల పరిస్థితి ఏంటని ఏమాత్రం రక్షణ ఇవ్వగలరని టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి మన్సూర్ అక్బర్ అన్నారు.సోమవారం ఆయన కడపలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వంలో ప్రజలకే కాదు సాక్షాత్తు స్టేషన్ హౌస్ ఆఫీసర్స్ మీద కడప జిల్లాలో దాడులు జరుగుతుంటే ఎమ్మెల్యేలు కానీ మంత్రులు,హోమ్ శాఖ మంత్రి డీజీపీ ఏమిచేస్తున్నారని ప్రశ్నించారు.సమాజంలో పోలీస్ శాఖ ఎంతో ఉత్తమమైన శాఖని ఏ ఆపద ఎదురైనప్పటికి ఏ సంబంధం లేకపోయినా ప్రజలకు రక్త సంబంధం మాదిరి రక్షణ ఇస్తూ సమాజానికి శాంతియుత వాతావరణం కల్పిస్తూ యువతకు స్ఫూర్తిగా నిలుస్తున్నారన్నారు.ఈ ప్రభుత్వంలో పోలీసులు పోలీసులుగా లేకుండా భానిసలుగా చూస్తున్నారని డీఎస్పీ స్థాయి లాంటి వారిని మంత్రులు విలువ లేకుండా చులకనగా చూస్తూ ఉన్నత అధికారులు సమక్షంలో ప్రజల మధ్యలోనే వారిపై దురుసుగా ప్రవర్తిస్తున్న వారి పైన ముఖ్యమంత్రి క్రమశిక్షణ చర్యలు తీసుకోని ఉండుంటే కడపలో ఇలాంటి చర్య జరిగి ఉండేది కాదన్నారు.చరిత్రలో పోలీసులకు గౌరవం ఇవ్వని ప్రభుత్వంగా భవిష్యత్తులో నిలుస్తుందని ప్రశ్నించారు.పోలీస్ ఉన్నత అధికారులు కానిస్టేబుల్,ఎస్ఐ సిఐ వారి విధుల్లో రాజకీయ వోత్తిల్లు, ట్రాన్సఫర్లు లేకుండా జరగకుండా మంచి వారికి విధుల్లో నియమిస్తే ప్రజల్లో పోలీస్ కి స్థాయి పెంచిన వారవుతారని తెలిపారు.పోలీసులు ఉంటేనే సమాజంలో ప్రతిది భద్రతగా ఉంటుందని పోలీసులకి ప్రజలకు స్నేహబంధం పెరగాలని అకాక్షించారు.పోలీస్ మీద అక్రమ దాడులను తెలుగుదేశం పార్టీ ద్వారా ఖండిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సిటీ ఉపాధ్యక్షులు కొండా సుబ్బయ్య,రూపనగుడి హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

## తగ్గిన మినుము పంట దిగుబడి -నిరాశలో రైతన్న



**దువ్వూరు, మేజర్ న్యూస్ :** మీచౌంగ్ తుఫాన్ కారణంగా మినుము పంట పూర్తిగా దెబ్బతిన్నవని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండల పరిధిలోని వివిధ గ్రామాలలో రైతులు వినుము పంటను సాగు చేశారు. అయితే దిగు బడులు తగ్గి పెట్టుబడులు పెరగడంతో రైతులు ఆందోళన చెందుతు న్నారు. మండల పరిధిలోని గుడిపాడు, భీమునిపాడు, అన్నపు శాస్త్రు పల్లె, సంగటి తిమ్మాయ పల్లె, యర్రబల్లె,బుక్కాయపల్లె, మాచనపల్లె, చింతకుంట, రామాపు రం, గొల్లపల్లె, చల్లబసాయ పల్లె, చిన్న సింగనపల్లె, పెద్దసింగనపల్లె, మదిరె 'పల్లె, బాలాయపల్లె, నీలాపురం, దాసరి పల్లె, రామ్ సాయినగర్, దువ్వూరు, చిన్నబకారపేట, కానగూడూరు,ఇడమడక, బయనపల్లె,నారాయణ పల్లె,తదితర గ్రామాలల్లో సుమారు 7వేల ఎకరాల్లో రైతులు మినుము పంట సాగుచేశారు. అయితే ఈ సంవత్సరం మినుము పంట, దెబ్బతిందని రైతులు అంటున్నారు. ఇటీవల తుఫాను రాక మునుపు పంట బాగా ఉండేదని తుఫాన్ వచ్చిన నాలుగు రోజుల తరువాత, మినుము ఆకులు పసుపు రంగు ఆకారంలో మారి మడీ మసి అయిపోయి నేల మీద పడిపోతున్నాయని రైతులు తెలుపుతున్నారు . ప్రస్తుతం పంట రెండు కింటాలు కంటే ఎక్కువ దిగుబడి రాలేదని, ఎక్కడో ఒకచోట మూడు కింటాలు అయితే మహా గొప్ప అని రైతులు తెలుపుతున్నారు. పంట పెట్టుబడులు 25 వేల నుంచి 30 వేల రూపాయల వరకు ఖర్చులు అయ్యా యని రైతులు తెలియజేస్తున్నారు. అయితే దిగుబడి ఈసంవత్సరం తగ్గింది, గత రెండు సంవత్సరాల క్రితం దిగుబడి బాగా వచ్చిందన్నారు. కాబట్టిఈ సంవత్సరం రైతులు మినుము పంట పై రైతులుపెట్టుకున్న అసలు అడియాసలు అయిపోయాయిఅని రైతన్నలు తెలుపుతున్నారు. ప్రస్తుతం మినుము పంటను నూర్పిళ్ళు మొదలు పెట్టారు. ఏది ఏమైన మినుము పంట పై రైతులు ఆశ పెట్టుకున్న పంట దిగుబడి తగ్గడంతో రైతులందరూ దిగులు చెందుతున్నారు. ఇటీవల వచ్చిన తుఫానుకు చాలామంది రైతులు వేసిన వివిధ రకాల పంటలు దెబ్బతిన్నావని, నష్టాలు వాటిల్లుతున్నాయని రైతన్నలు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వము జిల్లా వ్యవసాయ, ఉద్యాన శాఖ అధికారులతో దెబ్బతిన్న పంటలను పరిశీలించి నష్టపరిహారం వచ్చేటట్లు చూడాలని రైతులు కోరుతున్నారు.

## బడుగుబలహీన వర్గాల అభివృద్ధి టీడీపీతోనే సాధ్యం

**- టీడీపీ జాతీయనేత నల్లారి వెల్లడి**

**కలికిరి మేజర్ న్యూస్ :** అభివృద్ధి, యువతకు ఉద్యోగాలు, బడుగు బలహీన వర్గాలు, మహిళలను ఆర్థికంగా అదుకోవడానికి చంద్రబాబు సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టనున్నారని తెలుగుదేశంపార్టీ గెలుపు కోసం, ప్రతి ఒక్కరు కృషిచేయాలని, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, పీలేరు నియోజకవర్గ బాధ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి అన్నారు. ఆయన కలికిరి మండల పంచాయతీ లోని కె. బరినేపల్లి, గొల్లపల్లి, కొత్తపల్లి, జంగంపల్లి, గుట్ట పాలెం కస్పాలో బాబు" షూరిటీ–భవిష్యత్తు గ్యారంటీ "కార్యక్రమంలో విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో వ్యవస్థలన్నీ తమ గుప్పెట్లో పెట్టుకొని టీడీపీ నాయకులు, కార్యకర్తలపై అక్రమ కేసులు నమోదు చేస్తూ, ప్రజా స్వామ్యాన్ని అపహస్యంచేస్తూ రాజారెడ్డి రాజ్యాంగాన్ని అమలు చేస్తున్నారని ఆరోపించారు. నల్లారి కుటుంబం గత 50 ఏళ్లుగా నియోజకవర్గ ప్రజల అభివృద్ధి, గ్రామగ్రామాన రోడ్ల సదుపాయం, మౌలిక వసతులు, పాఠశాలలు అందరి సంక్షేమమే నల్లారి కుటుంబ లక్ష్యమని ప్రజలకు వివరించారు. నియోజకవర్గ ప్రజలకు, కార్యకర్తలకు, అభిమానులకు ఎప్పుడు ఏ కష్టం వచ్చినా అదుకోవడానికి నల్లారి కుటుంబం సిద్ధంగా ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు వెంకటరమణారెడ్డి, బయన్న, పి రామయ్య, మునీంద్ర, నరసింహులు, బాలకృష్ణ, కరుణాకర్ , విజయ్ కుమార్ రెడ్డి, దామోదర్ రెడ్డి, టి డి పి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్దఎత్తున పాల్గొన్నారు.





## నేలమల్లేశ్వరస్వామి ఆలయంలో మహా కుంభాభిషేకం

**నిమ్మనపల్లె మేజర్ న్యూస్:** నిమ్మనపల్లె మండలంలోని నేలమల్లేశ్వర స్వామి ఆలయంలో జలపూరిత కుంభాభిషేక మహెూత్సవాన్ని వైభవంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ తాత్కాలిక కమిటీ సభ్యులు గోపాలకృష్ణ తెలిపారు. కార్తీక మాసం చివరి సోమవారం నేలమల్లేశ్వర స్వామి ఆలయంలో కుంభాభిషేకాన్ని నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందన్నారు. పవిత్రమైన కుమార నది నుంచి పరిశుద్ధ జలాన్ని మేళ తాళాల మధ్య తీసుకువచ్చి స్వామివారికి అర్చకులు శంకర స్వామి అధ్యక్షతన కుంభాభిషేకం నిర్వహించిన అనంతరం భక్తులకు అన్నదానం చేశారు.



## శ్రీ కోన మల్లేశ్వర స్వామి ఆరాధన మహోత్సవం

లింగాల మేజర్ న్యూస్: లింగాల మండలంలోని వానపల్లి గ్రామ సమీపాన వెలసిన శ్రీ శ్రీ కోన మల్లే శ్వర స్వామి ఆరాధన మహోత్సవం కార్యక్రమం సోమవారం అంగరంగ వైభవంగా సాగింది. కార్తీక మాసం చివరి సోమవారం కావున భక్తులు పెద్ద ఎత్తున పోటెత్తారు. అలాగే శివ భక్తులు, దీపారాధన నిర్వహించారు. అలాగే చుట్టుపక్కల గ్రామాల నుంచి మండలాల నుంచి వేలాది మంది తరలివచ్చారు. భక్తుల సౌకర్యార్థం పులివెందుల ఆర్టీసీ డిపో నుండి ప్రత్యేక బస్సు సర్వీసులు నడుపుతున్నారని ఆలయ కమిటీ సభ్యులు అన్నారు. అలాగే అన్నదాన కార్యక్రమాలు ఉదయం 10:00 నుండి సాయంత్రం 9:00 అన్నదాన కార్యక్రమాలు ఉంటాయని ఆలయ కమిటీ సభ్యులు పేర్కొన్నారు.

## హరి హరాదుల ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి

**రామాపురం, మేజర్ న్యూస్:** కార్తీక సోమవారం సందర్భంగా రామాపురం హరి హరాదుల ఆలయంలో సోమవారం ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయ పూజారులు తీర్థ ప్రసాదాలు అందించి ఆశీర్వదించారు.దేవుడి దయతో ప్రజలందరూ సుభిక్షంగా, సంతోషంగా ఉండాలని శ్రీకాంత్ రెడ్డి ఆకాంక్షించారు. ఈయన వెంట జెడ్పిటి సి మాసన వెంకట రమణ, మార్కెట్ కమిటీ చైర్మన్ కర్ణపు విశ్వనాథ రెడ్డి, సర్పంచులు నాగభూషన్ రెడ్డి, వెంకట రెడ్డి, సింగల్ విండో అధ్యక్షులు పెద్దిరెడ్డి,ఆదినారాయణ రెడ్డి, యువజన విభాగం సూరం వెంకట సుబ్బారెడ్డి, వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్ ఆంజనేయులు, సత్యాయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## కాసినాయన మండలంలో జన బలాన్ని పెంచుకుంటున్న తెలుగుదేశం పార్టీ



**కాశినాయన మేజర్‌న్యూస్:** బద్వేల్ నియోజకవర్గంలో కాసినాయన మండలం పల్లె పల్లెకు పాదయాత్ర అనే కార్యక్రమాన్ని బద్వేల్ నియోజకవర్గంలోని యువ నాయకుడు అయిన నితీష్ మరియు తెలుగుదేశం పార్టీ బద్వేల్ నియోజకవర్గంలో పోటీ చేయనున్న బొజ్జ రోశన్న మరియు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు అందరూ కలిసి కాశి నాయన మండలంలోని ఆకుల నారాయణ పల్లె మొదలుకొని సావిశెట్టి పల్లె, ఇటుకుల పాడు, అక్కంపేట, అమ్మగంపల్లి, కేశపురం, వంక మరి, సిద్దాయి పల్లె వడ్డమాను పాదయాత్ర చేయనున్నారు ఇటుకులపడు లో మాజీ మండల పరిషత్ అధ్యక్షులు వల్లం పీరయ్య గారు వైఎస్సార్సీపీ పార్టీ నుండి తెలుగుదేశం పార్టీ లో చేరారు వారితో పాటు ఆయన వెంట 100 కుటుంబాలు తెలుగుదేశం పార్టీ లో చేరారు. వీరిలో వల్లం పిరయ్య యాదవ్, బుసి వెంకటసుబ్బయ్య, మండ్ల చిన్న రమణయ్య, మండ్ల తిరుపలు, మనిగే బాలాజీ, మాండ్ల పెద్ద రమణయ్య,పుల్ల ఏర్రికల్లయ్య, బూసి సుబ్బయ్య యాదవ్, వల్లం గుర్రయ్య యాదవ్, మానిగే వెంకట సుబ్బయ్య, వల్లం వీరయ్య, నల్లబోతుల వీరయ్య తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు వివిధ గ్రామాల్లో ఉన్నటువంటి ప్రజలందరూ కూడా కలిసి రితీష్ పల్లె పల్లెకు పాదయాత్ర కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. తెలుగుదేశం పార్టీ సంవనవయ్య కర్తగా వ్యవహరిస్తున్నటువంటి బద్వేల్ నియోజకవర్గ యువ నాయకుడు అయినటువంటి రితీష్ ఈ గ్రామంలో ఉన్నటువంటి ప్రజల సమస్యలను తెలుసుకొని తెలుగుదేశం పార్టీ అధికారం వచ్చిన వెంటనే వాటిని కచ్చితంగా అమలు పరుస్తానని ప్రజల అందరి ముందు వాగ్దానం చేయడం జరిగింది మంచి ప్రభుత్వము కావాలి అనుకుంటే తమ పార్టీని కచ్చితంగా గెలిపించవలసిందని ఆయన తెలియజేశారు



## సంక్షేమం -అభివృద్ధి లక్ష్యంగా జగనన్న పరిపాలన : ఎంపీ అవినాష్ రెడ్డి







**సింహాద్రిపురం మేజర్ న్యూస్:**సంక్షేమం మరియు అభివృద్ధి లక్ష్యంగా కుల మత పార్టీలకు సంబంధం లేకుండా అర్హులైన ప్రతి ఒక్కరికి సేవల అందిస్తూనే అభివృద్ధి పనులకు ప్రాధాన్యతనిస్తూ జగనన్న పరిపాలన కొనసాగిస్తున్నారని జిల్లా ఎంపీ అవినాష్ రెడ్డి పేర్కొన్నారు. ఈకార్యక్రమాల భాగంగా సింహాద్రిపురం మండల గ్రామాలకు చేరుకున్నటువంటి ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డికి గ్రామ ప్రజలు పార్టీ శ్రేణులు ఘనస్వాగతం పలికారు. వాటిలో భాగంగా సోమవారం సింహాద్రిపురం మండలంలోని లోమడ, అంకాలమ్మ గూడూరు, బలపనూరు గ్రామాలలో నూతనంగా నిర్మించిన వైయస్ఆర్ విలేజ్ క్లినిక్‌లు, రైతు భరోసా కేంద్రాలు, డిజిటల్ లైబ్రరీలు, ప్రభుత్వ పాఠశాల మరియు సబ్ డివిజన్ కార్యాలయాన్ని ప్రారంభించిన పార్లమెంట్ సభ్యులు వైయస్ అవినాష్ రెడ్డి, పాడా ఓయస్డి అనిల్ కుమార్ రెడ్డి, సర్పంచ్‌లు, మండల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, గ్రామ ప్రజలు, అధికారుల ఆధ్వర్యంలో ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ అవినాష్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో రైతాంగానికి ప్రజలకు ఆరోగ్య సేవలను మరియు విద్యకు అధిక ప్రాధాన్యతను కల్పిస్తూ అనేక కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులను సంక్షేమ పథకాలను రూపొందించి అమలు పరచడం జరుగుతోందని వాటిలో భాగంగానే ప్రతి మండల పరిధిలో రైతు భరోసా కేంద్రాలతో రైతాంగానికి ఉపయోగపడే విధంగా ఏర్పాటు చేయడం జరిగిందని, పేద ప్రజల ఆరోగ్యానికి ప్రాధాన్యతనిస్తూ విలేజ్ క్లినిక్లను మరియు నాడు నేడులో భాగంగా అన్నిమౌలిక సదుపాయా లతో కూడినటువంటి పాఠశాలల రూపురేఖలు మార్చే విధంగా నిర్మాణాలు పునర్నిర్మాణాలు చేపట్టడం జరిగిందని, వీటన్నిటిని దృష్టిలో ఉంచుకొని రానున్న కాలంలో అభివృద్ధి సంక్షేమ సారధికి అయిన టువంటి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి అండగా నిలవాల్సిన అవసరం ఎంతైనా ఉన్నదని అన్నారు. సింహాద్రి పురం మండల వైకాపా నాయకులు శ్రేణులు కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## కమనీయం సోమేశ్వర స్వామి కళ్యాణం

### -చివరివారం కార్తీక శోభ....





**రాజుపాళెంమేజర్ న్యూస్:** వేదమంత్రాలు మంగళ వాయిద్యాలు నడుమ త్రిపుర సుందరి దేవి సమేత శ్రీ సోమేశ్వర స్వామి కళ్యాణాన్ని సోమవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. కార్తిక మాసంలో చివరి వారంలో రాజుపాళెం మండలం అర్కటవేముల గ్రామంలో వెలిసిన పురాతన సోమేశ్వర స్వామి ఆలయంలో ఈ కళ్యాణం నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. సోమేశ్వర స్వామి త్రిపుర సుందరి దేవి ఉత్సవ విగ్రహాలను ప్రత్యేక ఆసనంపై కూర్చుండబెట్టి అర్చకులు ఈ కళ్యాణ తంతును నిర్వహించారు ఈ వేడుకను తిలకించేందుకు పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు ఆలయ ఆవరణంలో మహిళలు కార్తీక దీపాలు వెలిగించి స్వామి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు చేశారు అనంతరం గ్రామోత్సవం వేడుకగా నిర్వహించారు రాత్రి ఇక్కడికివచ్చిన భక్తులకు అన్నదానం నిర్వహించారు

**వెల్లాలక్షేత్రం లో భజన సంకీర్తనలు**

ప్రసిద్ధిగాంచిన వెల్లాల శ్రీ చెన్నకేశవ సంజీవరాయ స్వామి ఆలయం ఆవరణంలోని పురాతన భీమలింగేశ్వర స్వామి ఆలయంలో చివరి సోమవారం ప్రత్యేక పూజలు జరిగాయి. మండల వైసిపి నాయకుడు కానాల బలరామిరెడ్డి ఆధ్వర్యంలో పగిడాల గ్రామ భజన బృందం సభ్యులు ఆలపించిన భక్తి పాటలతో ఆలయం మారుమోగిపోయింది. ఇక్కడ వెలిసిన కాణిపాక వరసిద్ధి వినాయక స్వామి, భీమిలింగేశ్వర స్వామి, పార్వతి దేవి అమ్మవారు వీరభద్ర స్వామి కి ఉదయం నుండే అభిషేకాలు పూజలు జరిగాయి. సాయంత్రం ధ్వజస్తంభం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి ఆకాశదీపం వెలిగించారు. మండలంలోని పలు శివాలయాల్లో కార్తిక చివరి ఉత్సవాలను అత్యంత వైభవంగా అయ్యా గ్రామ ప్రజలు నిర్వహించారు.



తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసిన టిడిపి పోలిట్ బ్యూరో సభ్యులు ఆర్ శ్రీనివాస రెడ్డిలిహైదరాబాద్ లో మిత్రుడు, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి నీ వారి నివాసం లో మర్యాద పూర్వకంగా కలిసి శాలువా వేసి శుభాకాంక్షలు తెలియచేశారు. కడప మేజర్ న్యూస్

## సమస్యలు సత్వరమే పరిష్కరించాలి

### -మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి

**పులివెందుల అర్బన్ మేజర్ న్యూస్:**పులివెందుల మున్సిపాలిటీ పరిధిలో వార్డులలో నెలకొన్నటువంటి సమస్యలను సత్వరమే పరిష్కార మార్గం చూపాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో భాగంగా సోమవారం వార్డు పర్యటనలో భాగంగా సోమవారం మునిసిపల్ ఇంచార్జి వైయస్ మనోహర్ రెడ్డి మునిసిపల్ కమిషనర్ వివి నరసింహ రెడ్డి తో కలిసి స్థానిక బాకరా పురం నందలి జయమ్మ కాలనీ యందు పర్యటించారు.కాలనీ ప్రజలు పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకురాగా ఆయన అధికారులతో మాట్లాడి సదరు సమస్యలను పరిష్కరించాలని సంబంధిత అధికారులకు సూచించారు.అనంతరం బాకరా పురం నందు జరుగుతున్న సిమెంట్ రోడ్ల నిర్మాణ పనులను తనిఖీ చేశారు. కౌన్సిలర్ రాజ శేఖర్, మునిసిపల్ ఇంజినీర్ నిత్యానంద రెడ్డి,టౌన్ ప్లానింగ్ అధికారి అజయ్ కుమార్ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



# సామాజిక సాధికార యాత్రను విజయవంతం చేసిన ప్రతిఒక్కరికి కృతజ్ఞతలు

– ఎమ్మెల్యే పి.రవీంద్రనాథ్ రెడ్డి



**చెన్నూరు మేజర్‌న్యూస్:** కమలాపురం నియోజక వర్గంలోని చెన్నూరు మండలం కొండపేట బ్రిడ్జిపై ఆదివారం నిర్వహించిన సామాజిక సాధికార బస్సు యాత్రను విజయవంతం చేసినందుకు నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న వైసిపి నాయకులకు,అన్ని మండలాల నాయకులకు,కార్యకర్తలకు అన్ని గ్రామాలకు చెన్నూరు మండలానికి చెందిన ప్రజా ప్రతినిధులకు,వైసిపి కార్యకర్తలకు ఎమ్మెల్యే పి.రవీంద్రనాథ్ రెడ్డి సోమవారం కృతజ్ఞతలు తెలిపారు. చెన్నూరులో సోమవారం సాయంత్రం ఎంపీపీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూయాత్రకు తరలివచ్చిన ప్రజలను చూస్తే సీఎం జగన్ సుపరిపాలనే జనసమూహానికి కారణమన్నారు. కొండపేట బ్రిడ్జిపై జరిగిన సామాజిక సాధికార యాత్ర విజయవంతం చేసిన ప్రజలకు నాయకులకు కార్యకర్తలకు పేరుపేరునా కృతజ్ఞతలు కృతజ్ఞతలుతెలియజేశారు.ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీల బడుగు బలహీన వర్గాల అభివృద్ధి చేయాలనే ఉద్దేశంతో ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి రాజకీయంగా,సామాజికంగా అన్ని వర్గాలను అభివృద్ధి చేయాలని సంకల్పం తో ఈ యొక్క సామాజిక సాధికార యాత్ర ప్రభుత్వం చేపట్టడం జరిగింద న్నారు. ముఖ్యంగా వైసిపి ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి సర్పంచ్ స్థాయి నుండి మంత్రుల వరకు అన్ని వర్గాల వారికి సమానంగా పదవులు కల్పించారన్నారు.అందుకు అన్ని వర్గాలకు కార్పొరేషన్లు ఏర్పాటు చేసి వాటిలో అన్ని వర్గాల వారికి సమన్యాయంగా డైరెక్టర్లగా నియమి ంచి ఆయా కార్పొరేషన్ల ద్వారా అన్ని సామాజిక వారికి చిత్తశుద్ధితో అందరికీ తోడ్పాటు ఇవ్వాలన్నదే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమన్నారు.గత ప్రభుత్వాలతో పోలిస్తే అన్ని వర్గాల ప్రజల్ని ఓటర్లుగా మాత్రమే చూశారే కానీ వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అందరికీ పదవుల్లో న్యాయం చేశామని చెప్పేందుకె రాష్ట్రంలో అన్ని చోట్ల సామాజిక సాధికార బస్సు నిర్వహించార న్నారు.సామాజిక సాధికార యాత్ర విజయవంతం అయిన పరిస్థితి చూస్తే అన్ని వర్గాల ప్రజలు జగన్మోహన్ రెడ్డికి తోడు నీడగా ఉన్నామని తెలప దమేనన్నారు. యాత్రనువిజయవంతం చేసినందుకు ప్రతీ ఒక్కరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. సాధికార బస్సు యాత్రకు అన్ని గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున తరలిరావడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. అనంతరం ఎంపీపీ మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వంలో ప్రతి సామాజిక వర్గం నుండి ఏదో ఒక రూపంలో పదవులు ఇచ్చి అందరికీ సమన్యాయం చేయడం ఒక్క జగన్మోహన్ రెడ్డికె సాధ్యమన్నారు.గతంలో ఎప్పుడూ లేనివిధంగా కార్పొరేషన్ల ద్వారా అన్ని సామాజిక వర్గాల వారిని డైరెక్టర్లగా నియమించి అన్ని వర్గాల ప్రజలకు ప్రభుత్వం చేరువైందన్నారు. ఒక బీసీ సామాజిక వర్గానికి చెందిన సామాన్య కార్యకర్త అయిన నాకు రెండుసార్లు పదవులు ఇవ్వడమే ఇందుకు నిదర్శనమన్నారు.జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో బీసీలకు, ఎస్సీ,ఎస్టీ,మైనార్టీలకు ప్రాముఖ్యత ఇవ్వడమే పెద్దపీట వేశారన్నారు. కొండపేటలో నిర్వహించిన యాత్రకు అన్ని గ్రామాల నుండి తరలివచ్చిన సభను విజయ వంతం చేసినందుకు ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియచేశారు.రానున్న 2024 ఎన్నికల్లో కూడా తిరిగి సీఎంగా జగనన్నను,కమలాపురం ఎమ్మెల్యే పి.రవీంద్రనాథ్ రెడ్డి అత్యధిక ఓట్ల మెజార్టీతో గేలిపించాలని పిలునిచ్చారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యేను చెన్నూరు టౌన్ కన్వీనర్ ముదిరెడ్డి సుబ్బారెడ్డి,బీసీ నాయకులు పిచ్చయ్యలు పూలమాలలు వేసి శాలువాతో సన్మానించారు.ఈ సమావేశంలో మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ భాస్కర్ రెడ్డి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆర్ వి ఎస్ ఆర్,అల్లి శ్రీరామ్మూర్తి టౌన్ కన్వీనర్,ముదిరెడ్డి సుబ్బారెడ్డి,వారిష్,మండల నాయకులు, కార్య కర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలే పార్టీకి శ్రీరామరక్ష

– ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి



ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తున్న ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి

**కలికిరిమేజర్ న్యూస్ :** ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలే పార్టీకి శ్రీరామరక్ష అని ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని మూరెవాండ్లపల్లి కంభం వారి పల్లి సామ కుంట వారి పల్లి గ్రామాలలో గడపగడపకు కార్యక్రమంలో ఎమ్మెల్యే చింతల రామ చంద్రరెడ్డి పాల్గొని వైసీపీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల అమలు గురించి ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్ఆర్సిపి ప్రభుత్వం వచ్చినప్పుడు నుంచి అర్హులైన ప్రజలందరికీ సంక్షేమ పథకాలు అందాయని, అర్హులైన వారికి ఇండ్లు, రేషన్ కార్డులు, రైతు భరోసా, అమ్మ ఒడి, చేయూత మొదలగు పథకాలు ద్వారా నేరుగా లబ్ధిదారుల ఖాతాలోకే నగదు జమ అయిందని, దాంతో ప్రజలు ఆర్థికంగా అభివృద్ధి చెందారని అన్నారు. వచ్చే ఎన్నికల్లో కూడా మరొకసారి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి మళ్లీ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా చేసుకోవాల్సిన బాధ్యత ప్రజలపై ఉన్నదని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రెడ్డివారి వెంకటరెడ్డి, ద్వారకనాథ్ రెడ్డి, సతీష్ రెడ్డి, ఎంపీపీ శ్రీకాంత్, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు , వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నిరుద్యోగులకు ఉద్యోగాల కల్పన కోసమే జాబ్ మేళాలు




**కడప సెవెన్‌రోడ్స్ మేజర్‌న్యూస్ :** నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగాలకల్పనకోసమేజాబ్ మేళాలు నిర్వహించి ఇంటర్వ్యూలు నిర్వహించినట్టు సీడప్ ప్రతినిధులు పెంచలయ్య ,రంగస్వామి నిహార్ స్కిల్ ఎడ్యుకేషన్ రీజినల్ కోఆర్డినేటర్ సుబ్బరామిరెడ్డి , ప్లేస్మెంట్ ఆఫీసర్ సాయి సునీల్ కుమార్ తెలిపారు.యువకులకు ఎన్నో ఉపాధి అవకాశాలు ఉన్నాయని జాబ్ మేళాను సద్వినియం చేసుకొని తల్లిదండ్రులు ఆశలు నెరవేర్చేలా ప్రతిభ చూపాలన్నారు చదువుకొని ఖాళీగా ఉండకుండా జీవితంలో స్థిరపడేలా ఏదో ఒక ఉద్యోగం సాధించాలన్నారు ఉద్యోగాల్లో స్థిరపడి తమ కుటుంబా లను బాగు చేసుకోవాలని జాబ్ మేళా వచ్చిన యువతకు సూచించారు ఏ చిన్న అవకాశం వదులుకోవద్దని మీ భవిష్యత్తు మీ చేతుల్లో ఉందన్నారు చిన్న ఉద్యోగముచిరుజితంఅనధికాకుండాముందు ఉద్యోగంలో చేరి అంచెలంచలుగాఎదగాలని ఆకాంక్షించారు ఈ జాబ్ నెలలో సుమారు 22 కంపెనీలు పాల్గొన్నాయి 276 మంది యువత పాల్గొనడం జరిగిందని తెలిపారు.



# మునెయ్య స్వామి తిరుణాళ మహోత్సవం

జనసందోహమైన ఆలయం– ముక్కు చెల్లించుకున్న భక్తులు



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్ :** స్థానిక రామేశ్వరంలోని అవధూత మునయ్య స్వామి ఆలయంలో సోమవారం తిరుణాల మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఉదయంస్వామివారికివిశేష అభిషేకాలు, అర్చనలు చేసి ప్రత్యేకంగా అలంకరించారు.రాష్ట్ర నలు మూలల నుంచి భక్తులు పెద్ద ఎత్తున ఆలయానికి చేరుకుని కొబ్బరికాయలు కొట్టి స్వామివారిని వేడుకున్నారు.కొందరు కోళ్ల,మేకలను బలి ఇచ్చి తమ మొక్కులు చెల్లించుకున్నారు. వంటలు వండుకుని బంధు మిత్రులతో కలిసి భోజనాలు చేశారు. పిల్లలకు పుట్టువెంట్రుకలు తీయించి తలనీలాలను సమర్పించారు. భక్తులకు అసౌకర్యంకలగకుండా ఆలయ నిర్వాహకులు బారికేడ్లను ఏర్పాటు చేశారు. వివిధప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో ఆలయం కిటకిటలాడింది. ఆలయ సమీపంలోఏర్పాటుచేసినవివిధ తినుబండారాలు, ఆటవస్తువుల దుకాణాలు, రంగులరాట్నాలువంటి వాటిలో చిన్నారులు ఆనందోత్సాహాలతో గడిపారు.



# ఉపాధ్యాయుల సేవలు అమోఘమైనవి



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** విధి నిర్వహణలో భాగంగా ఉత్తమ సేవలు అందించిన స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ఉపాధ్యాయులు పఠాన్ మహమ్మద్ ఖాన్,అప్పలపట్ల ఫణీంద్ర స్వామి,పణీంద్ర స్వామి షేక్ ముబారక్ బాషా,పోతురాజు మోహన్ ల విద్యా సేవలు ప్రశంసనీయమని తెలుగు వెలుగు సాహితి వేదిక వ్యవస్థాపకులు రాజ్ కుమార్,రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారి అన్నారు.విజయవాడలోని బాలోత్సవ భవన్ లో ఆదివారం వివిధ రంగాలలో విశిష్ట సేవలు అందించిన పలువురికి సేవా రత్న అవార్డులు అందించారు.ఈ సందర్భంగా మదనపల్లికు చెందిన జడ్పీ ఉన్నతపాఠశాలఉపాధ్యాయులకుపురస్కారాలుఅందించారు. అనంతరం పురస్కారాలు అందుకున్న ఉపాధ్యాయులు మాట్లాడుతూ తమకు లభించిన సేవా రత్నపురస్కారాలుతమబాధ్యతనుమరింతపెంచాయన్నారు.తమవృత్తిలో మరింత అంకితభావంతో పనిచేసి విద్యార్థుల అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు.

# సాధనతో ఉన్నత శిఖరాలు సాధ్యం

– డిగ్రీ కళాశాలలో వ్యక్తిత్వ వికాసంపై అవగాహన

**వేంపల్లె మేజర్ న్యూస్:** నిరంతర సాధనతో ఉన్నత శిఖరాలు సాధించేందుకు సాధ్యపడుతుందని వ్యక్తిత్వ వికాస నిపుణుడు బి.సుబ్రమణ్యం సూచించారు. సోమవారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వ్యక్తిత్వ వికాసంపై ప్రిన్సిపాల్ డాక్టర్‌సి.యోగాంజనేయులు ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సుబ్రమణ్యం మాట్లాడుతూ విద్యార్థులు కళాశాలలో పాఠ్యాంశాలతో పాటు చక్కటి విలువలు కలిగిండి ఉన్నత లక్ష్యాలతో ధైర్యంగా పోటి పరిక్షలను ఎదుర్కొన్నట్లేతే ఖచ్చితంగా విజయం లభిస్తుందన్నారు. అనుకున్న లక్ష్యాన్ని సాధించేందుకు అనుక్షణం సానుకూల దృక్పథంతోనే ఉండాలని,నిరాశనిస్పృహలకులోనూకాకుడదన్నారు. అలాగే విధ్యార్థులందరూ బాగా చదివి ఉన్నత స్థాయికి చేరాలని, తమ తల్లిదండ్రుల కళలను సాకారం చేయాలనిఆకాంక్షించారు.అనంతరంకళాశాలప్రిన్సిపాల్ డాక్టర్ సి.యోగాంజనేయులు ఆధ్వర్యంలో అధ్యాపకుల బృందం వ్యక్తిత్వ వికాస నిపుణుడు బి.సుబ్రమణ్యంకి శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ ఓబుల్ రెడ్డి, గంగాధర్, కిరణ్మయి, నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



# జనసేన నాయకుల అరెస్ట్ దారుణం...



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న పోతుల సాయినాథ్

**ములకలచెరువు, మేజర్‌న్యూస్ :** ములకలచెరువు మండల కేంద్రంలో సోమవారం జనసేన పార్టీ తంబళ్లపల్లి నియోజకవర్గ ఇంచార్జ్ పోతుల సాయినాథ్ విలేకరులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సాయినాథ్ మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేసే జనసేన పార్టీ పిఏసి చైర్మన్ నాదెండ్ల మనోహర్ నిర్బంధంతోపాటు అరెస్టు చేయడం దారుణమని తీవ్రంగా ఖండించారు. వైజాగ్ ఎంపీ నిర్మిస్తున్న అపార్ట్మెంట్ కు వాస్తు ప్రకారం రోడ్డు ఉండకూ దదని, టైకున్ జంక్షన్ రోడ్డు మూసివేయడం దుర్మార్గమైన చర్యగా ఆయన అభివర్ణించాడు.వైకాపా ప్రభుత్వం కొత్త రోడ్లు వేయడం చేతకాక ఉన్న రోడ్లను మూసివేసి చేతగాని దద్దమ్మ లుగా మిగిలారన్నారు. వైకాపా అసమర్థ, అరాచక, హత్య రాజకీయాల వైఖరిని ప్రజలు గమనిస్తున్నారని త్వరలో వైకాపాలు శంకరగిరి మా న్యాలు పట్టించి బంగాళాఖాతంలో కలిపేయడం ఖాయమన్నారు. భవిష్యత్తు జనసేన, టిడిపిదేని అధికారాన్ని పోలీసుల అండతో ప్రతిపక్ష పార్టీల పోరాటాలు ఆగవనిఇవే మీకు ఆఖరి రోజులని హెచ్చరించారు. కార్యక్రమంలో కురబల కోట మండల అధ్యక్షుడు దామోదర్, ములకలచెరువు ఉపాఅధ్యక్షుడు లక్ష్మణ్, జేసీబీ శీనా, షోరూం సూరి,ప్రధాన కార్యదర్శి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమంలో పాల్గొన్న షాజహాన్ బాషా



**నిమ్మనపల్లె,మేజర్‌న్యూస్:** మదనపల్లె నియోజకవర్గం,నిమ్మనపల్లి మండల ంలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన తవలం నేలమల్లేశ్వర స్వామి దేవాలయంలో కార్తీక సోమవారం సందర్భంగా తెలుగుదేశం నాయకులు మాజీ ఎమ్మెల్యే షాజహాన్ బాషా పూజలు చేసిన అనంతరం అక్కడ నుండే బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లా డుతూ తల్లికి వందనం పేరుతో ఇంట్లో ఎంతమంది పిల్లలు చదువుకుంటున్నవారందరికీఒక్కొక్కరికి ఏడాదికి రూ.15 వేలు అందించడం జరుగుతుందన్నారు.దీపంపథకంపేరుతోప్రతిఇంటికి ఏడాదికి ఉచితం గామూడుగ్యాస్‌సిలిండర్లు,మహిళలకుఉచిత బస్సు ప్రయాణం, అన్నదాత పథకం కింద రాష్ట్రం లోని ప్రతి రైతుకు ఏడాదికి రూ.20 వేలు ఆర్థిక సహాయం,మహాశక్తి పథకం కింద 18 ఏళ్లు నిండిన స్త్రీకి,ఆడబిడ్డ నిధి కింద నెలకు రూ.1500,బీసీలకు రక్షణ చట్టం తెచ్చి వారికి అన్ని విధాల అండగా నిలుస్తామని వివరించారు.బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీపై ప్రతి ఇం టికితిరిగిటిడిపిఇచ్చేపథకాలగురించిఅవగాహనకల్పించారు.టిడిపి నా య కులు నవీన్‌చౌదరి,బాలుస్వామి,స్థానికనాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆడదాం ఆంధ్ర కిట్లు పంపిణీ

**యర్రగుంట్ల మేజర్‌న్యూస్ :** ప్రభుత్వం ఎంతో ప్రతిష్టత్మకంగా చేపడుతున్న ఆడుదాం ఆంధ్ర కార్యక్రమానికి కావలసిన ఆటవస్తువులను సోమవారం ఎంపీడీఓ కార్యాక్రమంలో జడ్పీటీసీ తమ్మిశెట్టి బాలయ్య చేతులమీదుగా, మండలంలోని సచ్చివాలయాల సచివాలయ కార్యదర్శులకు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆటలకు ఆడటానికి వచ్చిన వారిని చూడటానికి వచ్చిన వారిని ప్రతి ఒక్కరిని జాగ్రత్తగా బాధ్యతాయుతంగా చూసుకోవాలన్నారు. ఎంపీడీవో భాగ్యలక్ష్మి మాట్లాడుతూ ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్నిజయప్రదంచేయడానికిసచివాలయసిబ్బంది వాలంటీర్లు ప్రతి ఒక్కరూబాధ్యతచేపట్టాలన్నారు. మండల ఉపాధ్యక్షుడు మోహన్ రెడ్డి, ఆయా సచివాలయ కార్యదర్శులు, ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



**రామాపురం మేజర్‌న్యూస్ :**ఈనెల 15 నుంచి మండలంలో ఫిబ్రవరి రెండు వరకు జరిగే ఆడుదాం ఆంధ్ర కిట్లను ఆయా గ్రామ సర్పంచులకు రామాపురం మండల వైసీపీ కన్వీనర్ మా జీ ఎంపీపీ జనార్దన్ రెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ కర్ణపు విశ్వనాథ్ రెడ్డి. సర్పంచుల సంఘం అధ్యక్షులు అయోధ్య పురం నాగభూషన్ రెడ్డి లు సర్పంచులకు పంపిణీ చేశారు.స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో సర్పంచులకు పంచాయతీ సెక్రెటరీలకు ఆడదాం ఆంధ్ర అనే కార్యక్రమం పై సోమవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాలలో సచివాలయ పరిధిలో ఈనెల 15 నుంచి ఫిబ్రవరి 2 వరకు జరిగే ఆడదాం ఆంధ్ర క్రీడలు కార్యక్రమం జరుగుతాయి అన్నారు. గ్రామాలలో ఐదు రకాల సంబంధించిన క్రీడలు క్రికెట్. వాలీబాల్. కోకో. కబడీ. బ్యాట్మింటన్ డబుల్స్ టీములు సంబంధించి క్రికెట్ 32 మంది. బ్యాట్మెంటన్ 4 మంది ఖో ఖో.32మంది. వాలీబాల్ 24 మంది కబడ్డీ 24 మందినీ ఏర్పాటు చేస్తారన్నారు. గ్రామస్థాయిలో గెలిచిన వారికి మండల స్థాయిలో అనంతరం నియోజకవర్గస్థాయిలో క్రీడలు నిర్వహిస్తారన్నారు .ఈ క్రీడల్లో మంచి వారిని క్రీడాకారులు గుర్తించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో హైదర్ వల్లి. ఈవోపీఆర్డి ఉషారాణి. పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.



# సభ్యులు ప్రస్తావించిన సమస్యలపై అధికారులు స్పందించి పరిష్కరించాలి



**– ఎంపీపీ మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి**

**లక్కిరెడ్డిపల్లి మేజర్‌న్యూస్ :** మండల సమావేశంలో సభ్యులు ప్రస్తావించిన సమస్యలపై మండల స్థాయి అధికారులు ఎప్పటికప్పుడు పరిష్కరించేలా కృషి చేయాలని ఎంపీపీ మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం స్థానిక ఎంపీడీవో సభా భవనంలో ఏర్పాటుచేసిన మండల సమావేశానికి జడ్పిటిసి రమాదేవితో కలిసి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా శాఖల వారీగా సమస్యలపై ఆరా తీశారు.కరువు మండ లంగా లక్కిరెడ్డిపల్లి మండలాన్ని ప్రకటిం చడంతో జాబ్ కార్డు ఉన్న ప్రతి కూలికి 150 పని దినాలు కల్పించేలా చొరవ చూపాలన్నారు.ఉపాధి ద్వారా హౌసింగ్ లబ్ధిదారులకు చెల్లించే బిల్లులు అలసత్వం చేయకుండా చెల్లించేలా చూడాలని కోఆప్షన్ సభ్యులు సయ్యద్ అమీర్ సూచించారు. పనులకు సంబంధించి ప్రణా ళికను సిద్ధం చేసేలా చూడాలని మండల ఉపాధ్యక్షుడు సమ రసింహారెడ్డి తెలిపారు. అనంత పురం గ్రామంకు సంబంధించి రి సర్వే జరిగి ఆరు నెలలు అవుతున్న పాస్ బుక్‌లో పంపిణీ చేయ కుండా ఆపమని, అందులో భూములు వ్యత్యాసం ఉన్నందున ఇప్పటివరకు సరి చేయకుండా ఉండడం పై ఉప మండల అధ్యక్షుడు మండిపడ్డారు.రెండవ అసైన్మెంట్ జనవరి 10లోపు పూర్తి చేయాల్సి ఉన్న ఇంతవరకు గ్రామస్థాయిలో రెవెన్యూ అధికారులు పట్టించుకోకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మండల సమావేశానికి డుమ్మ కొట్టిన పశుసంవర్ధక శాఖ ఏడి పై చర్యలు తీసుకోవాలని వ్యవసాయ శాఖ సలహా మండలి సభ్యులు రవిరాజు ఎంపీపీ దృష్టికి తీసుకొచ్చారు. చింతకుంటవాళ్ళపల్లె లో తాగునీటి సమస్యపై తక్షణమే స్పందించి ప్రజలకు దాహార్తిని తీర్చాలని ఆర్ డబ్ల్యు ఎస్ ఏ ఈ కిషోర్ కు ఎంపిపి సుదర్శన్ రెడ్డి సూచించారు. జగనన్న రైతు నేస్తం ద్వారా దరఖాస్తు చేసుకున్న ప్రతి రైతుకు 15 రోజుల్లోపు నూతన ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటు చేసి,విద్యుత్ సరఫరాను అందించడం జరుగుతుందని ట్రాన్స్కో ఏ.ఈ తెలిపారు. పులివెందుల తరహాలో రాయచోటి నియోజకవర్గం లో రైతులకు ట్రాన్స్ఫర్ అందించడం ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి ఘనత అని ఎంపీపీ సుదర్శన్ రెడ్డి అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వెంకటరమణారెడ్డి, వ్యవసాయ శాఖ సలహా మండలి సభ్యులు రవి రాజు, మండల ఉపాధ్యక్షులు సమరసింహారెడ్డి, కోఆప్షన్ సభ్యులు సయ్యద్ అమీర్, ఎంపీటీసీ సభ్యులు దస్తగిరి, ఉదయగిరి ఎల్లమ్మ, లక్ష్మీనారాయణ, జగన్మోహన్ రెడ్డి,ఉప సర్పంచ్ రాజారెడ్డి, వాటర్ సెడ్ చైర్మన్ సుబ్బరాజు , సర్పంచులు గడ్డం కళ్యాణి ప్రభాకర్ రెడ్డి,రమణయ్య,నాగిరెడ్డి, బాబు,డిప్యూటీ తాసిల్దార్ రెడ్డన్న,పి ఆర్ ఏ ఈ సుబ్రహ్మణ్యం, ఆర్ డబ్ల్యు ఎస్ ఏ ఈ కిషోర్, వ్యవసాయ అధికారి రమేష్ బాబు, యి.వో.పి ఆర్ డి పట్నాయక్, ట్రాన్స్కో ఏ.ఈ.రంగ నాథ్, ఉద్యాన శాఖ అధికారి నాగమణి,హౌసింగ్ ఏ.ఈ. జనార్ధన్, ఏ.పి.వో.నిరంజన్,కోనంపేట పి.హెచ్సి వైద్యులు సిద్దయ్య,వివిధ శాఖలకు చెందిన మండల స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు,తదితరులు పాల్గొన్నారు.

# వివేకానంద ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్వచ్ఛంద సేవకులకు స్ఫూర్తి పురస్కారాలు



**పోరుమామిళ్ల మేజర్‌న్యూస్ :** మనిషి బ్రతికి ఉన్నం తవరకు అందరూ ఆదరిస్తారు, అభిమానిస్తారు. ప్రాణంఎప్పుడైతేపోతుందో మరుక్షణమే స్మశానానికి తరలిస్తారు. కొందరు అభాగ్యులు, అనాధలు ప్రాణం పోయాక దహన సంస్కారాలకు నోచుకోక హాస్పిటల్ లలో మరియు రోడ్ల పక్కన పడి ఉంటారు. అలాంటి వారిని వివేకానంద ఫౌండేషన్ సభ్యులు మాత్రం తమ దృష్టికి వచ్చిన పార్థివ దేహానికి శాస్త్రయుక్తంగా, సంప్రదాయ పద్ధతిలో అంత్యక్రియలు నిర్వహిస్తారు. అందుకు అయ్యే ఖర్చును సంస్థ సభ్యులు, దాతలు భరించి కార్యక్ర మం నిర్వహిస్తారు.ఇలాంటి స్వచ్ఛంద సేవకులకు సోమవారం వివేకానంద ఫౌండేషన్ సంస్థ ఆధ్వర్యంలో పోరుమామిళ్ళ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో స్ఫూర్తి పురస్కారాలు ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమాన్ని కళాశాల ప్రిన్సిపాల్ రామిరెడ్డి మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి మా కళాశాలను ఎంచుకోవడం ఇక్కడి విద్యార్థుల అదృష్టం అన్నారు. గణిత ఉపాధ్యాయుడు లింగం దిన్నె చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ నా శిష్యుడు పాపిజెన్ని రామకృష్ణారెడ్డి నిర్వహిస్తున్న వివేకానంద ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ కార్యక్ర మంలో పాల్గొనడం నాకు సంతోషాన్ని కలిగిస్తోంది అన్నారు. సంస్థ గౌరవ సలహాదారుడు రాజోలి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ నేను అన్న భావన ఎప్పుడైతే పోతుందో అప్పుడు సేవాభావం అలవరుతుంది అన్నారు.వివేకానంద ఫౌండేషన్ అధ్యక్షులు పాపిజెన్ని రామకృష్ణా రెడ్డి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి యోగిలా, యోధుడిలాగా మారాలని ఆకాంక్షించారు. తాను చదువుకున్న ఈ కళాశాల లో కొందరినైనా సమాజసేవ వైపు అడుగులు వేయించాలని భావించి ఈ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఆ తర్వాత సంస్థ అధ్వర్యంలో అంత్యక్రియలు చేయడానికి సహకరించిన 19 మందిని శాలువా, జ్ఞాపిక లతో ఘనంగా సన్మాని ంచారు. యువతకు సమాజసేవ గురించి వ్యాసర చన పోటీలు నిర్వహించి బహుమతులు అంద జేయడం జరిగింది . ఈ కార్యక్రమంలో రిటైర్డ్ అసోసియేషన్ అధ్యక్షులు గురుమూర్తి, చెముడూరి వీరాస్వామి, అధ్యాపకులు, సంస్థ ప్రతినిధులు ముత్తుముల రామతులసి, శ్రీనివాస రెడ్డి, శ్రావణి, ప్రసన్న, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యత లేకుండా నగర అభివృద్ధి పనులు...

**డిసెంబర్ 25న ముఖ్యమంత్రితో ప్రారంభోత్సవానికి అధికారుల ఉత్సాహం – వై. విష్ణు ప్రీతమ్ రెడ్డి**

**కడప సెవెన్ రోడ్స్ మేజర్‌న్యూస్ :** కడప నగరంలో జరుగుతున్న అభివృద్ధి పనులు నాణ్యతలేకుండాజరుగుతున్నాయని, ముఖ్య మంత్రితో డిసెంబర్ ఆఖరున ప్రారంభించాలని నగర కాంగ్రెస్ అధ్యక్షులు విష్ణు ప్రీతం రెడ్డి, కాంగ్రెస్ నాయకులు కృష్ణ థియేటర్ వద్ద క్షేత్ర స్థాయిలో పరిశీలించి, విలేకరుల సమావేశంలో ధ్వజమెత్తారు. ప్రభుత్వ ఉత్తర్వులు సంఖ్య 351, మునిసిపల్ శాఖ, తేదీ .6-7- 2021, ప్రకారము కడపలో అంబేద్కర్ సర్కిల్ నుండి వై. జంక్షన్ వరకు రూ.61.96 కోట్లు, కృష్ణా సర్కిల్ నుండి దేవుని కడప వరకు రూ.100.51 కోట్లు మాసాపేట సర్కిల్ నుండి పాత బైపాస్ (బళ్ళారి రోడ్డు) వరకు రూ.69.20 కోట్లు, అన్నమయ్య సర్కిల్ నుండి గోకుల్ సర్కిల్ వరకు రూ.73.84 కోట్లు మంజూరు చేశారు.అదేవిధంగా కడప రహదారులు భవనాల శాఖ సూపరింటెండెంట్ ఇంజనీర్ వారి 8-9-2023 ప్రకటన మేరకు కడప నగరంలో రోడ్ల నిర్మాణాలు మరియు ఏడు ఉప పనులకు రూ.802 లక్షల రూపాయలు టెండర్ పిలిచారు మొత్తంగా రూ.1107.51 కోట్లు కడప నగర రోడ్లు భూసేకరణ, స్ట్రక్చర్ నష్టపరిహారము, సివిల్ వర్క్ పనులు, ఫుట్‌పాత్,సెంట్రల్‌మీడియన్ పనులకు పైన తెలిపిన నిధులు విడుదల య్యాయి. అయితే ఈ పనులు చాలా వేగంగా, నాసిరకంగా సిమెంటులో ఇసుక ఎక్కువ కలుపుతూ, వాటర్ క్యూరింగ్ సరిగా చేయకుండా, నిబంధనలు పాటించకుండా కేవలం ముఖ్యమంత్రి మెప్పు పొందడానికి, ముఖ్యమంత్రి డిసెంబర్లో ప్రారంభోత్సవానికి సిద్ధం చేస్తున్నట్టు తెలుస్తుంది.నిర్మాణ పనుల్లో నిబంధనలు పాటిస్తూ, వాటర్ క్యూరింగ్ కు తగినన్ని రోజులు కేటాయిస్తూ ప్రజాధనాన్ని కాంట్రాక్టర్లకు వరం కాకుండా నాణ్యతగాచేపట్టాలని,ముఖ్యమంత్రి ప్రారంభో త్సవంతో సంబంధం లేకుండా, నాణ్యతతో పూర్తి చేయాలని నగర కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేసింది. శాంతిభద్రతలు క్షీణించాయి నగరంలో శనివారం రాత్రి ఇంటిలిజెన్స్ సర్కిల్ ఇన్స్పెక్టర్ అనీల్ పై దాడి నగరంలోని ప్రజలను భయభ్రాంతులను చేసింది. ఒక ఉన్నతమైన పోలీస్ అధికారికే రక్షణ లేనప్పుడు సామాన్యానికి ఎలా రక్షణ వస్తుందని ప్రజలు భయపడుతున్నారు. కావున జిల్లా పోలీసు



అధికారులుఈచర్యపైతీవ్రంగాస్పందించి బాధ్యులైన వారిపైకఠినచర్యలుతీసుకోవాలని, ప్రజలకు శాంతి భద్రతలపైనమ్మకం కలిగించాలని ఈ సందర్భంగా పోలీస్ డిపార్ట్మెంట్కు నగర కాంగ్రెస్ పార్టీ విజ్ఞప్తి చేసింది.ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి చీకటి చార్లెస్, సీనియర్ నాయకులు వెంకట రమణారెడ్డి, రాష్ట్ర లేబర్ సెల్ అధ్యక్షులు పుల్లయ్య ,రాష్ట్ర మైనార్టీ ఉపాధ్యక్షులు పటాన్ మహమ్మద్ అలీ ఖాన్, మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు ఖాదర్ ఖాన్, ఎన్.ఎస్.యు.ఐ. జిల్లా అధ్యక్షులు మామిళ్ళ బాబు, ఓబీసీ జిల్లా అధ్యక్షులు చిన్న కుల్లాయప్ప, మాజీ కార్పొరేటర్ రంతుల్లా ఖాన్, సమాచార హక్కు చట్టం జిల్లా ఉపాధ్యక్షులు షామీర్, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి యువమోర్చా నూతన సభ్యుల నియామకం



**ప్రొద్దుటూరు ప్రతినిధి మేజర్ న్యూస్ :** స్థానిక వైఎంఆర్ కాలనీలో సోమవారం భారతీయ జనతా యువ మోర్చా నూతన సభ్యులను నియమిం చారు. ఈ కార్యక్రమానికి కడప జిల్లా భారతీయ జనతా యువమోర్చా అధ్యక్షులు బొమ్మన విజయ్, ఇన్చార్జ్ లోకేష్ వచ్చి భారతీయ జనతా పార్టీ నందు ప్రొద్దుటూరు విభాగానికి సంబంధించిన భారతీయ జనతా యువ మోర్చా పట్టణ అధ్యక్షుడిని నియమించారు. ఈ కార్యక్ర మంలో జిల్లా బీజేవైఎం ఇంచార్జ్ భూమిరెడ్డి భాస్కర్ రెడ్డి జిల్లా జనరల్ సెక్రెటరీ కోనేటి కృష్ణ ప్రదీప్ రెడ్డి పట్టణ అధ్యక్షుడు వంకధార నరేందర్ రావు, పొద్దుటూరు అసెంబ్లీ కో కన్వీనర్ పర్లపాడు గౌరీ శంకర్ జిల్లా మైనార్టీ మోర్చా అధ్యక్షులు జేబీబుల్లా పాల్గొని భారతీయ జనతా యువ మోర్చా పట్టణ అధ్యక్షుడిని జనరల్ సెక్రెటరీ లను నియమించారు. భారతీయ జనతా యువ మోర్చా పట్టణ అధ్యక్షునిగా వరప్రసాద్ రెడ్డిని నియమిం చారు. అలాగే జనరల్ సెక్రటరీలు కపిల్ రెడ్డి, చరణ్ కుమార్ లను నియమించారు అదేవిధంగా భారతీయ జనతా యువ మోర్చా పట్టణ ఉపాధ్య క్షురాలుగాజయలక్ష్మి నియమించారు. మిగిలినటౌన్ వైస్ ప్రెసిడెంట్ హరీష్ సెక్రటరీలుగా వంశీకృష్ణ రుద్ర గణపతి ట్రెజరీగా సతీష్ ఇంకా అఖిల్ రెడ్డి నరేందర్ రెడ్డి తిరుమలరెడ్డి భారతీయ జనతా యువమోర్ చలో వైస్ ప్రెసిడెంట్గా నియ మించారు. ఈ కార్యక్ర మంలో ప్రొద్దుటూరు ఎస్సీ మోర్చా అధ్యక్షుడు రమణయ్య జనరల్ సెక్రెటరీ చలపతిరావు జిల్లా కార్యవర్గ సభ్యులు రామ సుబ్బయ్య పట్టణ వైస్ ప్రెసిడెంట్ రామ్మోహన్ రెడ్డిభారతీయజనతా పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని ఈ భారతీయ జనతా యువమోర్చా నియామకాన్ని విజయవంతం చేశారు.

## శాశ్వత నిత్యాన్నదాన పథకానికి విరాళం



**చక్రాయపేట మేజర్న్యూస్ :** చక్రాయ పేట మండలంశ్రీ వీరాంజనేయ స్వామివారి దేవస్థానం, గండి క్షేత్రములో సోమవారం శాశ్వత నిత్యాన్నదాన పథకానికి అనంతపురం నగరం సాయినగర్ మూడవ క్రాస్ వాస్తవ్యులు కీ.శే. పద్మ వెంకట రమణ జ్ఞాపకార్థం వారి ధర్మపత్ని శ్రీమతి వెంకట సుబ్బమ్మ కుమారులు వెంకట శివరామ ప్రసాద్, రాజేష్ కుమార్ 1,00,116 రూపాయలు విరాళం అందజేశారులి వీరికి ప్రత్యేక దర్శనం చేయించి తీర్థ, ప్రసాదాలు, స్వామివారి చిత్ర పటం, శేష వస్త్రంతో వేద ఆశీర్వచనం చేసినట్లు ఆలయ అసిస్టెంట్ కమిషనర్ అలవలపాటి ముకుంద రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది భక్తులు తదితరులు పాల్గొన్నారు

## టిడిపిలోకి ఆరు కుటుంబాలు చేరిక

### టిడిపి కండువా కప్పి ఆహ్వానించిన జయ భరత రెడ్డి

**తొండూరు మేజర్న్యూస్ :** పులివెందుల టీడీపీ ఇంచార్జ్ బీటెక్ రవి సోదరుడు మారెడ్డి జయభరత్ రెడ్డి సమక్షంలో సోమవారంతొండూరు మండలం మదురు గ్రామంలో మిద్దె మురళి, మిద్దె గంగులయ్యతో సహా 6 కుటుం బాలు తెలుగుదేశం పార్టీలో చేరడం జరిగింది. వారికి కండువా కప్పి పార్టీ లోకిఆహ్వానించినబీటెక్రవిసోదరుడుమారెడ్డి జయభరత్ రెడ్డి, తొండూరు టీడీపి మండలఇంచార్జ్ శివ మోహన్ రెడ్డి ఈ కార్యక్రమంలో తొండూరు మండలటీడీపీనాయకులు,మదురుటీడీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు



## అంబేద్కర్ విగ్రహ నిర్మించుటకు అనుమతి ఇవ్వండి



**యర్రగుంట్ల మేజర్న్యూస్ :** పట్టణంలోని ప్రొద్దు టూరు బైపాస్ రోడ్లో ఉన్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ నగర్ సర్కిల్కు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సర్కిల్ లో విగ్ర హాన్ని ఏర్పాటుకు అనుమతి ఇవ్వాలని యర్ర గుంట్ల అఖిలపక్ష ప్రజాసంఘాల సమన్వయ కమిటీ నాయకులు సోమవారం మున్సిపల్ కమి షనర్ పగడాల జగన్నాథ్కి వినతిపత్రం అంద జేశారు. కౌన్సిల్ సమావేశంలో అజెండా పెట్టి ఆమోదించాల్సిందిగా వారు కోరారు. అనంతరం వాళ్లు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పట్టణం లో 20 సంవత్సరాలు పైబడి అంబేద్కర్ నగర్ ఏర్పడిందని, అదేవిధంగా ప్రకాష్ నగర్ ఏర్పడి 40 సంవత్సరాలు దాటిందని ఆ ప్రాంతాలలో దళితులు పేదలు బడుగు బలహీన వర్గాల నివాసాలు ఎక్కువగా ఉన్నందున స్వాత ంత్రం వచ్చిన అనంతరం భారత రాజ్యాంగాన్ని చట్టాలుశాసనసభలుప్రజల హక్కులు న్యాయ స్థానాలుఎలానిర్మించుకోవాలని భారత రాజ్యాం గాన్ని రచించిన మహనీయులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వంటి నాయకుల విగ్రహాన్ని ప్రొద్దు టూరు బైపాస్ రోడ్ లో అంబేద్కర్ నగర్ వద్ద వై జంక్షన్ సర్కిల్లో విగ్రహాన్ని ఏర్పాటుకు అనుమతి ఇవ్వాలనికోరినట్లవారు తెలిపారు. ఈ కార్యక్రమం లో అఖిలపక్ష ప్రజాసంఘాల నాయకులు సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు సీనియర్ నాయకులు, వీపీ బయన్న, తెలుగుదేశం జిల్లా నాయకులు నాగేశ్వరరావు పట్టణ అధ్యక్షులు సంజీవరెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు ఓబయ్య సిపిఐ పట్టణ నాయకులు రాధాకృష్ణ మాజీ కౌన్సిలర్ జంగా భాస్కర్ మైనార్టీ సంఘం నాయకులు జిలాన్ భాష నేతాజీ భాష మాల మహానాడు నాయకులు రాజు దళిత సంఘం నాయకులుకొండన్న అంబేద్కర్ మిషన్నాయకులుసుభాష్ తదితరులు పాల్గొన్నారు.

# బెంగళూరులో మైదుకూరు తైక్వాండో విద్యార్థుల ప్రతిభ

### సెయింట్ జోసెఫ్ హై స్కూల్ టైక్వాండలో పథకాల సాధించిన విద్యార్థులను అభినందించిన హెడ్మాస్టర్ సిస్టర్ మేరీబేర్త



**మైదుకూరు మేజర్న్యూస్ :** బెంగళూరు టైక్వాండో ఫెస్టివల్ ఓపెన్ నేషనల్ టైక్వాండో ఛాంపియన్షిప్ లో మైదుకూరు లోని బద్వేల్ రోడ్ లో ఉన్నటు వంటి సెయింట్ జోసెఫ్ హై స్కూల్ క్రీడాకారుల ప్రతిభబెంగళూరులో మైదుకూరు తైక్వాండో విద్యార్థుల ప్రతిభ సెయింట్ జోసెఫ్ హై స్కూల్ టైక్వాండలో పథకాల సాధించిన విద్యార్థులను అభినందించిన హెడ్మాస్టర్ సిస్టర్ మేరీబేర్త ఈ సందర్భంగా హెడ్మాస్టర్ మాట్లాడుతూసెయింట్ జోసెఫ్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ లో మంచి చదువుతోపాటు తైక్వాండో కరాటే నేర్పించడం డ్రమ్స్తోమార్చిఒంటిఆటపాటలతో అనేక రంగాల్లో ముందుకు రాణిస్తున్నామని పిల్లల భవితవ్యానికి చదువుఒక్కటేకాదనిఆటలపోటీలు కూడా ముఖ్య మనివిద్యార్థులకువారితల్లిదండ్రులకు శుభాకాం క్షలుతెలుపుతూఈనెల910వ తేదీలలో బెంగు ళూరు టైక్వాండో ఫెస్టివల్ వారు ఓపెన్ నేషనల్ ఛాంపియన్షిప్ నిర్వహించారు ఈ ఛాంపియన్షిప్ టైక్వాండో క్రీడలో సెయింట్ జోసెఫ్ హై స్కూల్ మరియు ఇతర స్కూల్ విద్యార్థులు టైక్వాండో మాస్టర్మాస్టర్ జిలాని భాష, సగిలి సాగరఝాన్సీ, బాలాజీ గర్ల ఆధ్వర్యంలో పాల్గొని అండర్ 26 టు 30 కేజీ విభాగంలో పాల్గొని ఏడు బంగారు పతకాలు సాధించారు మరియు 2 వెండి పథకాలు సాధించారు మరియు అండర్ 40 కేజీ విభాగంలో పాల్గొని మూడు బంగారు పథకాలు రెండు వెండి పథకాలు సాధించారు. మరియు కంసా పతకం ఒకటి బెంగళూరు జెపి పార్క్ టైక్వాండ అకాడమీ వారు ఈ టైక్వాండో ఓపెన్ నేషనల్ ఛాంపియన్షిప్ నీ నిర్వహించి మాస్టర్ జిలాని భాష గారిని వేదిక పైకి ఆహ్వానించి సన్మానం చేశారు అలాగే లేడీ మాస్టర్ సగిలి సాగర ఝాన్సీ మేడం గారిని కూడా సన్మానించారు. ఈ మైదుకూరు సెయింట్ జోసెఫ్ హైస్కూల్ క్రీడాకారులకు సీనియర్ కోచ్గా బాలాజీ ఉన్నారు. ఈ ఓపెన్ నేషనల్ ఛాంపియన్షిప్ కి తమ పిల్లలను మాతోపాటు పంపించినందుకు క్రీడాకారుల తల్లిదండ్రులకు స్కూల్ యాజమాన్యం వారికి ధన్యవాదములు మైదుకూరు టైక్వాండో క్లబ్. వారికి ధన్యవాదాలు తెలుపడం జరిగింది.




# పాత రైల్వే గేట్ స్థలంలో లిమిటెడ్ హైట్ సబ్వే నిర్మాణం చేపట్టాలి



**యర్రగుంట్ల మేజర్న్యూస్ :** పట్టణ ప్రజల సౌకర్యం కొరకు పాత రైల్వే గేట్ స్థలంలో లిమిటెడ్ హైట్ సబ్వే నిర్మాణం చేపట్టాలని రైల్వే అడిషనల్ డివిజన్ ఇంజనీర్ అధికారి రాధాకృష్ణ కు వినతి పత్రం అందజేశారు సోమవారం స్థానిక రైల్వే స్టేషన్ లో పార్లమెంట్ సభ్యులు వైఎస్ అవినాష్ రెడ్డి రాసిన లేఖను స్థానిక ఎమ్మెల్యే డాక్టరు ఎం. సుధీర్ రెడ్డి ఆదేశాల మేరకు రైల్వే అడిషనల్ డివిజన్ ఇంజనీర్ అధికారి కడప వారి రాధాకృష్ణకు అంద జేశారు. ఈ సందర్భంగా మాడిశెట్టి శివ మాట్లాడుతూ పట్టణంలోని పాత రైల్వే గేట్ స్థలంలో లిమిటెడ్ హైట్ సబ్వే నిర్మాణం చేపట్టాలని ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి ఆదేశాల మేరకు కడప పార్లమెంట్ సభ్యులు వైఎస్ అవినాష్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా ఆయన వెంటనే స్పందించి సబ్వే నిర్మాణానికి కావలసిన వ్యయము 50 శాతం నిధులను తన ఎంపీ లాడ్స్ నిధుల ద్వారా మంజూరు చేస్తామని రాసిన లేఖను అందజేశారు ఈ కార్యక్రమంలో అశోక్, కిరణ్, సుమంత్, భాష లతోపాటు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## బి. కొత్తకోటలో వైభవంగా లక్ష దీపోత్సవం



**బి. కొత్తకోట, మేజర్న్యూస్ :** బి. కొత్తకోట నగర పంచాయతీలో కార్తీకమా సాన్ని పురస్కరించుకొని సోమవారం రాత్రి లక్ష దీపోత్సవం కార్యక్రమం వైభవంగా జరిగింది. స్థానిక పీటీఎం రోడ్డు, ప్రభుత్వ ఆసుపత్రి ఎదురుగా స్థానికులతో పాటు సుదూర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు భక్తిశ్రద్ధలతో జ్యోతులను వెలిగించారు. ఈ సందర్భంగా బ్రహ్మంగారిమఠం, అచలానంద ఆశ్రమం కు చెందిన శ్రీ శ్రీ శ్రీ విరజానంద స్వామి మాట్లాడుతూ ఆధ్యాత్మికం ప్రతిఒక్కరిజీవితంలో భాగం కావాలన్నారు. భారతీయ సంస్కృతి సాంప్రదాయ తోపాటు పిల్లలకు క్రమశిక్షణ నేర్పాలని తల్లిదండ్రులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మహిళల పెద్ద సంఖ్యలో తరలివచ్చి దీపోత్సవం లో పాల్గొని భక్తిశ్రద్ధలతోదీపాలను వెలిగించారు. అనంతరం శివపార్వతుల కళ్యాణోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమం బి. కొత్తకోట మహావిష్ణుసేన ఆధ్వర్యంలోజరిగింది. ఈ సందర్భంగా భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.



## బిడ్డకు పూర్తి రోగ నిరోధక శక్తిని కల్పించండి

**ప్రొద్దుటూరు ప్రతినిధి మేజర్ న్యూస్ :** జిల్లా వ్యాప్తంగా జరుగుతున్న మిషన్ ఇంద్ర ధనుష్ కార్యక్రమాన్ని సోమవారం కామనూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధి లోని చన్నమరాజుపల్లె గోపవరం, ఇందిరా నగర్,హౌసింగ్ బోర్డ్,ఆచార్ల కాలనీ భగత్ సింగ్ కాలని లలో ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రతినిధి డా.ఆలీ పరిశీలించారు. ఐదు సంవత్సరాల లోపల ఉన్న పిల్లలకు అందరికీ టీకాలనుఅందించాలనిఏ కారణాల చేతనైన టీకాలు పొందని పిల్లలకు తప్పక టీకాలనువేయాలని సిబ్బందికి సూచించారు. చిన్నారులకు సరైన సమయానికి సరైన టీకాల ను తప్పక వేయించాలని ప్రజలకు విజ్ఞప్తిచేశారు. ఈ కార్య క్రమంలోసీహెచ్ఓక్రిష్ణమ్మసూపర్వైజర్బి.ఏ.వర ప్రసాద్ చంద్ర కళ సీహెచ్ఓ బేబీఆరోగ్యకార్యకర్తలు యశోద జ్యోతి నాన్సి సుమలత హెల్త్ అసిస్టెంట్ చంద్ర శేఖర్ ఆశా కార్యకర్తలు బిందు మాబూచాన్ శ్రీవాణీ కల్యాణి పాల్గొన్నారు.



# తాగుడుకు బానిసై దిగజారిన మానవత్వం

– సొంత మనవరాలిని ఎత్తుకెళ్లిన తాత



**ప్రొద్దుటూరు మేజర్ న్యూస్ :** ప్రొద్దుటూరు పట్టణం త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన ఈసంఘటన మనిషి వ్యసనానికి బానిసైతే ఏ స్థాయికి దిగజారు తాడ అనే దానికి అద్దం పడ్తోంది. వివరాల్లోకి వెళితే3వ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని సూపర్‌బజార్‌రోడ్డు లో నాగలకట్ట ప్రాంతంలో గురుప్రియ,నాగు నాయక్ దంపతులకు చెందిన మూడునెలల పసిపాపతో కలిసి ఉంటున్నారు.గురుప్రియ తండ్రి గురు శేఖర్ అప్పులపాలై సొంత ఊరులో వుండలేక కూతురు ఇంటికి వచ్చి ఉన్నటున్న తరుణంలో డిసెంబర్ 8వ తేదీన కూతురు ఇంటివద్ద పసికందుని తన తండ్రి చేతిలో పెట్టి పనికోసం బయటికి వెల్లింది. తిరిగి ఇంటికి వచ్చే సరికి పాపతోపాటు తండ్రి కనిపించక పోవడంతో పాటు , ఇంట్లోడబ్బు సెల్ ఫోను కనిపించక పోవడంతో అనుమానించి వెతికి ఎక్కడ వారి జాడ కనిపించక పోవడంతో తల్లడిల్లిన తల్లి ఎట్టకేలకు ప్రొద్దుటూరు త్రీ టౌన్ పోలీసులను ఆశ్రయించి తొమ్మిదవ తేదీన బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేసింది.పాలుతాగే 3 నెలల పసికందును తల్లి ఒడికి చేర్చాలనే ఉద్దేశ్యంతోరెండు స్పెషల్ టీం లను ఏర్పాటుచేసి కేవలం 36 గంటల వ్యవధిలోనే కేసును చేధించిన పోలీసులు రాజంపేటలో తాతను అదుపులోకి తీసుకొని పసిబిడ్డను సురక్షితంగా తల్లి వద్దకు చేర్చారు.పసిపాపను సురక్షితంగా తిరిగి తల్లి చెంతకు చేర్చడంతో ఆమె పోలీసులను రెండు చేతులు జోడించి మీరుణం ఎప్పటికీ తీర్చుకో లేనని ఆనంద భాష్పాలతో మోకరిల్లి కృతజ్ఞ తలుఅంటూకన్నీళ్లుపెట్టుకోవడం గమ నార్హం. చాక చక్యంగ కేసును ఛేదించిన ప్రొద్దుటూరు 3వ పట్టణ ఇన్స్పెక్టర్ వెంకట రమణ,హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాసులు, కానిస్టేబుల్ తిరుమల, దస్తగిరి,పక్కీరప్ప శివానంద, హోమ్ గార్డ్ సురేంద్ర యాదవ్ లను కడప జిల్లా ఎస్.పి సిద్ధార్థ్ కౌశల్ , అడిషనల్ ఎస్పీ తుషార్ డి.డి.లు అభినందించారు.

# విలేఖరులు కావలెను

17 సంవత్సరాలుగా వెలువడుతున్న ప్రముఖ తెలుగు దినపత్రికలో పనిచేయడానికి మండల, నియోజకవర్గ, జిల్లా స్థాయిలో విలేఖరి, ఆర్.సి. ఇన్‌చార్జి, స్టాఫ్ రిపోర్టర్‌గా పని చేయడానికి వెంటనే దరఖాస్తు చేసుకోండి.

**కడప జిల్లా**
**కడప నియోజకవర్గంలో**
కడప సిటీ, క్రైం
టౌన్, అర్బన్
**జమ్మలమడుగు నియోజకవర్గంలో**
జమ్మలమడుగు అర్బన్,
మైలవరం,
పెద్దముడియం

**ప్రొద్దుటూరు నియోజకవర్గంలో**
ప్రొద్దుటూరు రూరల్, అర్బన్
**మైదుకూరు నియోజకవర్గంలో**
చాపాడు, ఖాజీపేట,
బీ మఠం
**బద్వేలు నియోజకవర్గంలో**
బద్వేలు ఆర్సీ ఇన్‌చార్జ్
బద్వేలు టౌన్,అర్బన్

**అన్నమయ్య జిల్లా**
**రాయచోటిలో**
రాయచోటి క్రైం, సంబేపల్లి
**పీలేరు నియోజకవర్గంలో**
గుర్రంకొండ
**రాజంపేట నియోజకవర్గంలో**
ఒంటిమిట్ట, వీరబల్లి
ఓబులవారిపల్లి, పెనగలూరు

**మదనపల్లి నియోజకవర్గంలో**
మదనపల్లి రూరల్, అర్బన్
**తంబళ్లపల్లె నియోజకవర్గంలో**
పిటియం, పెద్దమండ్యెం
కడప వైఎస్సార్, అన్నమయ్య జిల్లాలలో అన్ని కేంద్రాల్లో పని చేయడానికి ఆసక్తి కలిగిన అనుభవజ్ఞులైన వారు సంప్రదించ వచ్చును.

సూర్య
యన్.ఆరీఫ్ అలి రీజినల్ మేనేజర్
ఇర్షాద్ బేగ్ బ్రాంచ్ మేనేజర్
సెల్ :
80740 10854
98854 04140
76720 42522

# రాష్ట్రంలో పోలీసులకే రక్షణ లేదు

– డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి



**వేంపల్లె మేజర్‌న్యూస్:** వైకాపా పాలనలో రౌడీలు స్వైర విహారం చేస్తున్నారని, ఆటవిక పాలన సాగుతోందని, ప్రజల ధన, మాన, ప్రాణాలకు రక్షణ లేదని, ఆఫ్ఘనిస్తాన్ లోని తాలిబన్ల పాలనను మించి పోయిందని ఏపిసిసి మీడియా ఛైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి అన్నారు. ప్రజలకురక్షణకల్పించాల్సిన పోలీసులకేవైకాపారౌడీలనుంచి రక్షణ కరువైందన్నారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో వైకాపాను ఓడించి గద్దె దించడమే పరిష్కారమని తులసిరెడ్డి వ్యాఖ్యానించారు.– **బస్సుయాత్ర తుస్సుమంది..** వైకాపా సామాజిక బస్సు యాత్రకు ప్రజల నుంచి ఏమాత్రం స్పందన లేదని తులసిరెడ్డిఎద్దేవాచేశారు. డబ్బులిచ్చి సభకు ప్రజలను తీసుకొచ్చిన.. ఉండడం లేదన్నారు. వైకాపా ఓడిపోతుందని చెప్పడానికి ఇదోక సూచికన్నారు.

# శ్రీ శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామిని దర్శించుకున్న ధ్వజారెడ్డి



**రైల్వేకోడూరు మేజర్ న్యూస్ :** రైల్వే కోడూరు మండలంలోని వెంకటరెడ్డిపల్లి శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి దేవస్థానంలో వీరబ్రహ్మేంద్రస్వామిని ఉపా మండల అధ్యక్షులు రామిరెడ్డి ధ్వజారెడ్డి దర్శించుకున్నారు. అనంతరం ఆయనకు శాలువాతో పూలమాలతో ఘనంగా వెంకటరెడ్డిపల్లి గ్రామ ప్రజలు సత్కరించారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ నాయిని హరికృష్ణ రెడ్డి చింతల రవి, బుడుగుంట పల్లి సర్పంచ్ దార్ల చంద్రశేఖర్, ఉర్లగడ్డ పోడుసర్పంచ్‌గోపి , వైసీపీ నాయకులు,కె రమణరెడ్డి , దొంతి రెడ్డి రాజారెడ్డి క్రిష్ణా రెడ్డి, శ్రీరాములు, సుబ్రహ్మణ్యం, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

# జగనన్న పాలనలో పేద ప్రజలకు న్యాయం



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ సాయి లీల

**ములకలచెరువు,మేజర్‌న్యూస్ :** ములకలచెరువు మండలంలోని దేవుల చెరువులో సోమవారం జరిగిన వై నీడ్స్ సీఎం జగన్ కార్యక్రమాన్ని సర్పంచ్లు ప్రభావతి చక్రపాణి నాయుడు, మనోహరమ్మ కేశవరెడ్డి, ఎంపీపీ సాయి లీల ఉమా మహేష్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి పాలనలో అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరిగిందన్నారు.నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేశారని తెలిపారు. ఏ గడపకు వెళ్లిన ప్రభుత్వ పథకాలు వెల్లి విరిసాయని ప్రజలు మరో మారు వైకాపా ప్రభుత్వంతో పాటు ఎమ్మెల్యేగా ద్వారకనాథ్ రెడ్డిని రెండింతల మెజారిటీతో గెలిపించుకుంటామని అన్నారు. అనంతరం పంచాయతీలో జరిగిన అభివృద్ధి, సంక్షేమపథకాలబోర్డును ప్రారంభించారు. ఈఓపిఆర్డి సమస్యల పరిష్కారానికి అధికారులుకృషిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ రెడ్డి శేఖర్, సచివాలయసిబ్బంది,వైసిపి నాయకులు, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

సూర్య
పాఠకులకు విజ్ఞప్తి

సూర్య పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. నేటి దినపత్రిక సూర్యలో ప్రచురితమయ్యే కథనాలు, వార్తలు మీకు నచ్చిన, నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తీసుకువస్తే మేము వార్తలను మరింత ఆసక్తికరంగా తీర్చిదిద్దడానికి వీలవుతుంది.

9885404140 ఫోన్ నెంబర్‌కు ప్రతి రోజూ ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల మధ్య మీ అభిప్రాయాలు తెలియజేయవచ్చు. మీరు చెప్పేది క్లుప్తంగా సూటిగా పద్ధతిగా వుండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగప డుతున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.
అభిప్రాయాలు పంపదలిస్తే...
ప్రజా స్పందన, నేటి దినపత్రిక సూర్య
వైఎస్ఆర్ కడప, అన్నమయ్య జిల్లాలు
8074010854,9885404140
ఈ నెంబర్లకు సంప్రదించండి

# శివ కేశవులకు భక్తుల నీరాజనం

అత్యంత వైభవంగా పుష్పగిరిలో కార్తీక ఉత్సవం



**వల్లూరు మేజర్ న్యూస్:** చివరి కార్తీక సోమవారంతో పుష్పగిరి పుణ్యక్షేత్రానికి అధిక సంఖ్యలో ప్రజలు తరలివచ్చారు. శివ కేశవులకు నిలయంగా ఉన్న ఈ క్షేత్రంలో స్వామి అమ్మవార్లకు భక్తులు నీరాజనం పలికారు. కార్తీక దీపాలు వెలిగించి మహిళలు తమ భక్తినిచాటుకున్నారు.రెండవదక్షిణ కాశీగా పిలువబడే ఈ పుణ్యక్షేత్రంలో కామాక్షి సమేత శ్రీ వైద్యనాథేశ్వర స్వామి, లక్ష్మీ సమేత శ్రీ చెన్నకేశవ స్వామికి ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. అలాగే సంతానం మల్లేశ్వర స్వామి ఆంజనేయస్వామినికూడాభక్తులు దర్శించుకున్నారు. చుట్టు పక్కల గ్రామాల నుంచే కాకుండా జిల్లా నలుమూలల నుంచి వచ్చిన భక్తులతో పుష్పగిరి క్షేత్రం కిటికీటలాడింది. ఇక్కడికి వచ్చిన భక్తుల సౌకర్యం పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు..

# అయ్యప్ప స్వామి గ్రామోత్సవం

**ప్రొద్దుటూరు ప్రతినిధి మేజర్‌న్యూస్ :** స్థానిక ఎర్రగుంట్ల రోడ్డులో పెన్నా నది తీరం నందు వెలసిన శ్రీ అయ్యప్ప స్వామి దేవస్థానం వారి ఆధ్వర్యంలో మంగళవారం సాయంత్రం 4గంటలకు అయ్యప్ప గుడి వద్ద నుండి అమ్మవారిశాల వీధి, బంగారు అంగల్ల బజార్, దర్గా బజార్, సుందరాచార్యుల వీధి, గాంధీ రోడ్డు, హోమస్ పేట, శివాలయం వీధి, లైట్ పాలెం సర్కిల్, వెదుర్ల బజార్, గౌరమ్మ కట్ట వీధి మీదుగా తిరిగి అయ్యప్పస్వామిగుడిచేరునని నిర్వాహకులుతెలిపారు. ఈ కార్యక్రమంలో కేరళ వాయిద్యం, చెక్కభజన, కోలాటం కలదని పేర్కొన్నారు. కావున ఈ కార్యక్రమంలోపట్టణంలోనిమాలధారణచేసిన అయ్యప్ప స్వాములు, మహిళలు, పట్టణ ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

# బి.కొత్తకోటలో బాబు ష్యూరిటీ – భవిష్యత్తుకి గ్యారంటీ కార్యక్రమం...



**బి.కొత్తకోట, మేజర్ న్యూస్ :** బి. కొత్తకోట నగర పంచాయతీ పరిధిలో బాబు షూరిటీ–భవిష్యత్తుకుగ్యారెంటీకార్యక్రమాన్ని టీడీపీ నాయకులు నిర్వహించారు. తంబళ్లపల్లి టీడీపీ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే శంకర్ యాదవ్ ఆదేశాలతో సోమవారం స్థానిక దర్గా వీధి, సంత బజార్ లో రాష్ట్ర మైనార్టీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి, బూత్ కన్వీనర్ ఎండీ మస్తాన్, ఆధ్వర్యంలో బాబు ష్యూరిటీ – భవిష్యత్తుకి గ్యారంటీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఎండీ మస్తాన్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయడం జరుగుతుందని, ప్రజలందరూ ఆలోచించి తెలుగుదేశం పార్టీని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# యాచకులు అనాధలకు అన్నదానం

### కొందరికైనా ఆకలి తీర్చాలి - సేవే మా లక్ష్యం

### శ్రీ వెంకటలక్ష్మి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కూన ఈశ్వర్ రెడ్డి..



**కడప మేజర్ న్యూస్ :** సేవా భావంతో ఒక పూటైన అన్నదానంచేయాలనే ఉద్దేశంతో మా సేవా కార్యక్రమాల్లో భాగంగా అనాధలకు యాచకులకు అన్నదానం చేయడం జరిగిందని శ్రీ వెంకటలక్ష్మి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కూన ఈశ్వర్ రెడ్డి అన్నారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందరూ బాగుండాలి అనే ఉద్దేశంతో మాకు తోచిన కాడికి మా ట్రస్టు తరుపున పలు రకాల సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు, ఎన్నో రకాల సేవలు అందిస్తున్న మేము, అన్నదానం చేయడంలో చాలా సంతోషకరంగా భావిస్తున్నామని అన్నారు, మన దేశంలో అన్నం లేక తల్లడిల్లి పోతున్న ఎంతోమంది అభాగ్యులు, ఇలాంటి పరిస్థితిని గమని ంచిన మేము కొందరికైనా సహాయపడాలని ఉద్దేశంతో శ్రీ వెంకటలక్ష్మి చారిటబుల్ట్రస్ట్ద్వారాకడప నగరంలోని రోడ్ల పైన ఉన్న నిరాశ్రయులకు, యాచకులకు అన్నదానం చేయడం జరిగిందన్నారు, ప్రతి ఒక్కరూ మనకు ఉన్నదాంట్లో మరొకరికి కొద్దిగైనా సేవ భావంతో సహాయపడాలనిపేర్కొన్నారు, కార్యక్రమంలో శ్రీ వెంకటలక్ష్మి చారిటబుల్ ట్రస్ట్ మెంబెర్స్ అమర్నాథ్ రెడ్డి, సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు..

## డబ్బు విషయమై ఇరువర్గాల మధ్య ఘర్షణ..

### - కత్తితో పొడచి హత్యాయత్నం...



**మదనపల్లి క్రైమ్ మేజర్ న్యూస్ :** మదనపల్లి రెడ్డిస్ కాలనీలో వుండే మల్లికార్జున రెడ్డి(45)కు, స్థానిక కురవంకకు చెందిన వంశీధర్ రెడ్డికి డబ్బు విషయమై స్థానిక బ్రహ్మంగారి గుడి వద్ద సోమవారం గొడవ జరిగింది. ఈ గొడవలో వంశీధరరెడ్డి కత్తితో మల్లికార్జున రెడ్డిపై దాడి చేసి తీవ్రంగా గాయపరిచాడు. మదనపల్లెలో కలకలంరెడ్డి ఘటనకు సంబంధించి ఒకటవ పట్టణ పోలీసుల కథనం ఇలా ఉంది. మదనపల్లి రెడ్డిస్ కాలనీలో వుండే మల్లికార్జున రెడ్డి(45), స్థానిక కురవంకకు చెందిన వంశీధర్ రెడ్డి డబ్బు విషయమై స్థానిక బ్రహ్మంగారి గుడి వద్ద ఘర్షణ పడ్డారు. ఇంకొకటి వస్తారా స్థాయికి చేరడంతో వంశీధర్ రెడ్డి వెంట తెచ్చుకున్న కత్తితో మల్లికార్జున రెడ్డి గొంతులోకి పొడచి హత్యా యత్నంకు పాల్పడ్డాడు. స్థానికులు గమనించి బాదితున్ని చికిత్స నిమిత్తం హుటాహుటిన స్థానిక జిల్లా ఆస్పత్రికి తరలించడంతో డాక్టర్లు పరీక్షించి మల్లికార్జున రెడ్డికి మెరుగైన వైద్య చికిత్సలుఅందించడంతోప్రాణాపాయం తప్పింది. అయితే కత్తి గొంతు లోకి స్వచుకుపోవడంతో మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్ల సలహా మేరకు కుటుంబీకులు వెంటనే అతన్ని తిరుపతి రుయా ఆసుపత్రికి తరలించారు. ఘటనపై 1టౌన్ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## దైవ సేవకుల కుటుంబీకులకు నూతన వస్త్రాల బహుకరణ

**పులివెందుల మేజర్ న్యూస్ :** పులివెందుల లోని స్థానిక నగరిగుట్ట లో ఉన్న చర్చి నందు క్రిస్మస్ పండుగను పురస్కరించుకొని దైవ సేవకులకు వారి కుటుంబీకులకు పారిశ్రామిక వేత్త కోలా ప్రసాద్ నూతన వస్త్రాల పంపిణీ కార్యక్రమం చేపట్టడం జరిగింది.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగామునిసిపల్చైర్మన్ వరప్రసాద్ , రాష్ట్ర డైరెక్టర్ హాల్ గంగాధర్ రెడ్డి కౌన్సిలర్ పార్నపల్లి కిషోర్ , సి యస్ ఐ చర్చి ఫాదర్ పాల్గొని వారి చేతులమీదదైవసేవకులకు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా చైర్మన్ వరప్రసాద్ మాట్లాడుతూ ఈ నెలలో రానున్న క్రిస్మస్ పండుగను పురస్కరించుకునిప్రతి ఇంటిలో క్రిస్మస్ సంబరాలను జరుపుకునే విధంగా ఏసుప్రభు దీవెనలు అందించాలని వారు ఆకాంక్షించారు. ఈకార్యక్రమం లో దైవ ప్రసంగీకులు కిరణ్ కుమార్ ఇతగ్ర చర్చి ఫాదర్ లు పాల్గొన్నారు



# మిట్స్ కళాశాలలో ఆరురోజుల ఫ్యాకల్టీ డెవలప్ మెంట్ ప్రోగ్రాం

### - హాజరైన కర్ణాటక ఎన్ఐటీ ప్రొఫెసర్ ఎం.ఆర్ రమేష్




**కురబలకోట,మేజర్ న్యూస్ :** మదనపల్లె పట్టణం సమీపంలో గల మదనపల్లె ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (మిట్స్ కళాశాల) నందు మెకానికల్ ఇంజనీరింగ్ విభాగం వారు ఆరు రోజుల పాటు ఫాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రాంను సోమవారం జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించారు. మెషిన్ లెర్నింగుపై నిర్వహించిన ఈ కార్యక్ర మానికి నేషనల్ ఇనిస్టిట్యూట్ అఫ్ టెక్నాలజీ, కర్ణాటక ప్రొఫెసర్ ఏం.ఆర్ రమేష్ మరియు ఇండియన్ ఇనిస్టిట్యూట్ అఫ్ టెక్నాలజీ పాలక్కడ్ అసోసియేట్ ప్రొఫెసర్ చక్రధర్ దూపాడు ముఖ్య అతిథిగారి సోర్సుపర్సన్గా పాల్గొ న్నారు.ఈ సందర్భంగా ఎం.ఆర్. రమేష్ మాట్లా డుతూ ప్రతి అధ్యా పకుడు విద్యార్థులను జాబ్ మార్కెట్ డిమాండ్ను అనుగుణంగా తీర్చి దిద్దడానికి, అవసరమైన స్కిల్స్ పెంపొందిస్తూ ఫ్యూచర్ రెడీ వర్క్ఫోర్స్గా తీర్చిదిదెలా ఉండాలని ఆయన అన్నారు. భవిష్యత్లో విద్యార్థులు ఉపాధి ఉద్యోగవ కాశాలను చేజిక్కించుకోవడంలో మెషిన్ లెర్నింగ్ కీలక పాత్ర పోషిస్తాయని,ఒక కంప్యూటర్ ప్రోగామ్ స్వతం త్రంగా నిర్ణయాలు తీసుకొని, సమస్యలకు సరైన సమాధానాలను కనిపెట్టగలిగే సామర్థ్యాన్ని సంతరిం చుకున్న సైన్స్ విజ్ఞాన విభాగాన్ని మెషిన్ లర్నింగ్ అని అన్నారు.డేటా సైన్స్,మెషిన్ లర్నింగ్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డీప్ లర్నింగులపై అనేక పరిశోధనలు జరుగుతు న్నాయని వాటిపై దృష్టి సారించాలని ఆయన అన్నారు.ప్రొఫెసర్ చక్రధర్ దూపాడు మాట్లా డుతూ మెషిన్ లెర్నింగులో సవాళ్లు మరియు పురోగతిపై దృష్టి సారిస్తూ,స్థిరమైన మ్యాచింగ్ పద్ధతులను అన్వేషించడం ఈ ప్రోగ్రాం యొక్క ముఖ్య ఉదేశ్యమన్నారు.3డి ప్రింటెడ్ వస్తువుల కోసం బయోడిగ్రేడబుల్ ఫ్లూయిడ్ విని యోగాన్ని ఇందులో అధ్యాపకులకు వివరిస్తార న్నారు.వివిధ అత్యంత మిశ్రిత లోహాల యంత్ర సామర్థ్యాన్ని మెరుగుపరచడంలో ఉపరితల పూత యొక్క పాత్ర ఎంతో ఉందని వాటిపై దృష్టి పెట్టాలని అధ్యా పకులతో ఆయన అన్నారు.ఆరు రోజులపాటు ఈ కార్యకమంకళాశాలలోజరుగుతుందని న్యూ ఢిల్లీ లోని ఆల్ ఇండియా కౌన్సిల్ ఆఫ్ టెక్నాలజీ ఎడ్యుకేషన్వారిసహకారంతో ఈ ఫాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రాంను ఏర్పాటు చేశామని, అధ్యాపకులు సకాలంలోఈఅవకాశాన్ని సద్విని యోగం చేసుకోవాలనికళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ రామనాథన్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల మెకానికల్ విభాగాధిపతి డాక్టర్ భాస్కరన్,డాక్టర్ వై.శివయ్య తదితరులు పాల్గొన్నారు.

## నాదెండ్ల మనోహర్ అరెస్ట్ ప్రజాస్వామ్య విరుద్ధం

### - జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ మైఫోర్స్ మహేష్ ఆగ్రహం



**మదనపల్లె,మేజర్ న్యూస్ :** విశాఖ టైకూన్ కూడలి సమస్యపై నిరసన తెలిపేందుకు బయలుదేరిన పీఏసీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ ని సోమవారం ఉదయం విశాఖపట్నంలోని హొటల్ వద్ద పోలీసులు అడ్డుకోవడంతో మనోహర్ అక్కడికి వెళ్లి తీరాలని పట్టుబట్టడంతో జనసేన పార్టీ నయకులుతో పాటు నాదెండ్ల మనోహర్ ని అరెస్ట్ చేసి పోలీస్ స్టేషను తరలించడం ప్రజాస్వామ్య విరుద్ధమని జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ మైఫోర్స్ మహేష్ ఆగ్రహం వ్యక్తం చేశారు.సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ జగన్ ప్రభుత్వంలో కనీసం ప్రజలు పడుతున్న బాధలను చూసి విపక్షాలు వాటిపై నిరసన తెలిపే హక్కు కూడా లేకపోవడం దురదృష్టకరమన్నారు.వైకాపా ప్రభు త్వాన్ని ప్రజలు ఇంటికి పంపించడానికి కచ్చితంగా సిద్ధంగా ఉన్నారన్నారు.రాయలసీమ వాసిగా చెబుతున్న జగన్మోహన్ రెడ్డి ఇప్పటికైనా నిరంకుశ పాలనని పక్కనపెట్టి,రాజారెడ్డి రాజ్యాంగాన్ని విడనాడి డాక్టర్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని అమలు పరచాలని, లేనిపక్షంలో నీకు ఇప్పుడు ఎంపీ సీట్లు 25 ఉన్నాయని,కేంద్ర ప్రభుత్వాలు నీకు ఈరోజు వత్తాసు పలకచ్చు గానీ,రేపు నీకు ఎంపీ సీట్లు రాక పోతే ఏపార్టీ దరిచేర్చవన్నారు.ఇప్పటికైనా ఇలాంటి విధానాలు వీడి,రాజ్యాంగానికి అనుగుణంగా పాలన సాగించాలని ముఖ్యమంత్రికి హితవు పలికారు. మిగిలిన ఆరు నెలలైనా ప్రజారంజక పాలన అందించి కనీసం ప్రజల ఆగ్రహం నుండి బయట పదాలనిజనసేనపార్టీ తరపున విజ్ఞప్తి చేస్తున్నామన్నారు అలాగే జనసేన పార్టీ పిఏసీ చైర్మన్ నాదెండ్ల మోహన్ ని విడుదల చేసి ఆయనకు ప్రభుత్వం భేషరతుగా క్షమాపణలు తెలపాలని ఆయన డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు సందీప్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# పోలీసు అధికారులపై దాడులపై రెడ్యం హాట్ కామెంట్స్

### పోలీస్ అధికారుల ఆత్మస్థైర్యం దెబ్బతింటే సామాన్యులకు దిక్కేది - పోలీసు అధికారులపై దాడులు జరిగితే పైరవీలా..? సిగ్గుచేటు.

### పోలీసులకే దిక్కు లేకపోతే రౌడీలు, గుండాలదే రాజ్యం అవుతుంది - తీవ్ర స్థాయిలో విరుచుకపడ్డ రెడ్యం



**మైదుకూరు మేజర్న్యూస్ :** గ్రావెల్ అక్రమ రవాణాను అడ్డుకున్న చింతకొమ్మదిన్నె ఏఎస్ఐ సురేష్ పై.. ఇసుక అక్రమ రవాణాను అడ్డుకున్న ప్రొద్దుటూరు వన్ టౌన్ ఎస్ఐ హైమావతిపై అల్లరి చేయవద్దు అన్నందుకు కడప నగరంలో రాయచోటి విజిలెన్స్ సిఐ అనిల్ కుమార్ పై దాడులు జరిగినా నామమాత్రపు కేసులు పెట్టి పోలీస్ వ్యవస్థ ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీస్తే, సీఐ పై దాడి జరిగితే పోలీస్ అధికారులే పైరవీలు చేసే సంస్కృతికి తెర తీస్తే సామాన్య ప్రజలకు దిక్కెక్కడిదని తెదేపా రాష్ట్ర మాజీ కార్య నిర్వాహక కార్యదర్శి, ఏపీఎస్ఆర్టీసీ మాజీ జోనల్ చైర్మన్ రెడ్యం వెంకటసుబ్బారెడ్డి తీవ్ర స్థాయిలో విరుచుకపడ్డారు. ఖాజీపేట మండలం, దుంపలగట్టులోని ఆయన స్వగృహంలో సోమవారం రెడ్యం విలేకరులతో మాట్లాడుతూ పోలీసులు పోలీసు అధికారులు అంటే అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడే వారికి వెన్నులో వణుకు పుట్టేదని, కానీ నేడు పోలీసు అధికారులకే దిక్కు లేకపోతే ఎలా అని ఆయన నిలదీశారు. న్యాయానికి, ధర్మానికి, చట్టానికి ప్రతీకలైన పోలీసులకే దిక్కు లేకపోతే, గుండాలు, వీధి రౌడీలదే రాజ్యం అవు తుందని అందులో సామాన్య ప్రజలు దిక్కులేని వారుగా నిలుస్తారని ఆయన ఆవేదన వ్యక్తపరిచారు. పోలీస్ అధికారులపై చిన్న విమర్శలు చేసినా మేమున్నామంటూ విమర్శలకు దిగే పోలీస్ సంఘాల అడ్రస్ ఎక్కడ అని ఆయన సూటిగా ప్రశ్నించారు. దీనిపై ఎస్పీ, డిజిపి అధికారులు కఠిన చర్యలు తీసుకోలేకపోతే.. వైసీపీ నేతల పైరవీలకు లొంగితే పోలీసు వ్యవస్థ పై ప్రజానీకానికి నమ్మకం పోవడం ఖాయమని రెడ్యం తీవ్రంగా హెచ్చరించారుఈ కార్యక్రమం లో తెదేపా నేతలు మున్నెల్లి సుబ్బరాయుడు, తప్పెట కృష్ణా రెడ్డి లు పాల్గొన్నారు

## జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల చైర్మన్ శ్రీ నాదెండ్ల మనోహర్ అక్రమ అరెస్టు తీవ్రంగా ఖండిస్తున్నాం

### - రాజంపేట జనసేన పార్టీ నియోజకవర్గ నేతయల్లటూరు శ్రీనివాస రాజు



**రాజంపేట ప్రతినిధి మేజర్ న్యూస్ :** నాదెండ్ల మనోహర్ విశాఖ టైకూన్ కూడలి సమస్యపై నిరసన తెలుపుటకు నోవాటెల్ హొటల్ నుండి బయలు దేరగా పోలీసు అడ్డుకున్నారు. ప్రజా స్వామ్యంగా నాయకుల కు అరెస్ట్ చేయడం ఈ ప్రభుత్వానికి సిగ్గు చేటు. జనసేన పార్టీ నాయకులు నాదెండ్ల మనోహర్ఆధ్వర్యంలో శాంతి యుతంగాట్రాఫిక్ అంతరాయం కాకుండా నిరసన కార్యక్రమాన్ని చేపట్టుతామని ఎంత చెప్పిన పోలీసు ఉన్నతాధికారులు వినక అక్రమ అరెస్టులు చేయడం జరిగింది. ప్రజా స్వామ్యంలో నిరసనలు తెలిపే హక్కు కూడా మాకు లేదా. ప్రతిపక్షాలు ప్రభుత్వ ప్రజా వ్యతిరేక నిర్ణయాలను నిరసనల ద్వారా తమ హక్కులను వినిపిస్తాయి. చాలా దారుణం ఈ ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి ప్రతిపక్షాల పట్ల వ్యవహరిస్తున్న తీరుచాలా ఆమానుషం దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం. ప్రజల సంక్షేమం కోసం పని చేయాల్సిన వైఎస్ఆర్సిపి ప్రభుత్వం ఈరోజు సొంత నాయకులు జేబులునింపుకునేదానికి రియాల్టర్లుగా మారి మరి రాష్ట్ర సంపాదన దోచుకున్న పరిస్థితులు వీటిని నిరసనల ద్వారా ప్రతిపక్షాలు తెలియజేసే కార్యక్రమం తలపెట్టితే పోలీసు వ్యవస్థ ద్వారాగొంతునొకేకార్యక్రమం ప్రభుత్వం చేస్తుంది. మొత్తానికి నాదెండ్ల మనోహర్ అక్రమఅరెస్ట్ జనసేన పార్టీ రాజంపేట నియోజకవర్గం తరపున తీవ్రంగాఖండిస్తూ.బేషరతుగా వెంటనే విడుదలచేయాలనిడిమాండ్ చేస్తున్నాము. అన్నిరాజంపేట నియోజక వర్గం జనసేన నాయకులు యలటూరు శ్రీనివాస రాజు అన్నారు

# ప్రజల సమస్యల సత్వర పరిష్కారానికి కృషి చేయాలి

## డిఆర్ఓ సత్యనారాయణ



**అన్నమయ్య బ్యూరో, మేజర్‌న్యూస్ :** జగనన్నకు చెబుదాం-స్పందన కార్యక్రమంలో ప్రజల సమస్యల పరిష్కారానికికృషిచేయాలని డిఆర్ఓ సత్యనారాయణ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని స్పందన హాలు నందు ప్రజా ఫిర్యాదుల స్వీకరణ జగనన్నకు చెబుదాం స్పందన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో డిఆర్వో సత్యనారా యణ, సర్వే శాఖ ఏడి జయరాజ్ ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ పిర్యాదు దారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు .. క్షేత్ర స్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేయాల న్నారు. నిర్ణీత గడువులోపు అర్జీదారుడు సంతృప్తిచెందేలా అర్జీలను నాణ్యతగాపరిష్కరిం చాలని ఆదేశించారు. పెండింగ్ దరఖాస్తులు, బియాండ్ ఎస్ఎల్ఏ, రీఓపెనింగ్.. లేకుండా సంతృప్తి స్థాయి పెరిగేలా అర్జీలను పరిష్కరించాల న్నారు. అనంతరం అర్జీదారులనుండి వారు అర్జీలను స్వీకరించారు. స్పందన ద్వారా. ప్రజల నుండి అందిన విజ్ఞప్తులలో కొన్ని.మదనపల్లి మండలం, బసినికొండ గ్రామానికి చెందిన సిద్ధమ్మ తాను నివాసం ఉంటున్న ఇంటిని జాతీయ రహదారి 71 కొరకు సేకరణ చేసి ఉన్నారని, అయితే పరిహారం పూర్తిగా ఇవ్వలేదని పేర్కొన్నారు చూపిన విధంగా పూర్తి పరిహారాన్ని మంజూరు చేయించి కుటుంబాన్ని ఆదుకోవాలని డిఆర్ఓ కు అర్జీ సమర్పించారు. రామాపురం మండలం గోపగుడిపల్లె గ్రామానికి చెందిన సుధాకర్ తాము నివసిస్తున్న గ్రామంలో 50 కుటుంబాలు ఉన్నాయని, ప్రభుత్వం ఇంటింటికి కొలాయి ఏర్పాటు చేసిందని, అయితే ఏ బోరులో నుంచి అయితే నీటి సరఫరా జరుగుతోందో అది ఉన్న స్థలం వేరే వాళ్ళకి అమ్మి వేయడం వలన తమకు నీటి సౌకర్యం ఉంటుందో లేదో అని భయపడు తున్నామని, తమకు నీటి సరఫరా ఆగిపోకుండా చూసేలా చర్యలు తీసుకోవాలని అర్జీ సమర్పించారు. ఈ స్పందన కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# తిరిగి చైతన్య ఆశ్రమానికే చేరిన చిన్నారి

**మదనపల్లె,మేజర్ న్యూస్ :** చైతన్య స్వచ్ఛంధ సేవా సంస్థ ఆధ్వర్యంలో నడపబడుతున్న ముత్తు ఆంగ్లం మాధ్యం పాఠశాల మరియు వసతి గృహంలో వసతి పొందుతూ ఉన్న ఈరమ్మ 2023 మార్చి 15వ తేదీన ఇక్కడ చేరింది.జూలై చివరి వారంలో వారి పెద్దమ్మ లక్ష్మీదేవి అనే ఆమె వచ్చి చాలా రోజులైంది.ఒకరోజు ఇంటి దగ్గర పెట్టుకొని మళ్ళీ పంపిస్తానని చెప్పి తీసుకెళ్లి తిరిగి పంపలేదన్నారు. వారికోసం ఎన్నో రకాలుగా,ఎన్నో విధాలుగా ప్రయ త్నించాము.ఈ నెల 8వ తేదీ స్థానిక శేషప్ప తోటలో ఉన్నటువంటి మహాకార్య ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షురాలు పూర్ణిమ,ఈరమ్మను కనుగొని వివరాలు ఆరా తీసింది తన పెద్దమ్మ బండ చాకిరీ చేయించి, చిప్స్ అమ్ముకురమ్మని చెప్పి నానా హింసలకు గురిచేసిందని,నేను మళ్లి చైతన్య ఆశ్రమానికి వెళ్ళిపోతానని తనతో చెప్పగా పూర్ణిమ చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ అడ్మినిస్ట్రేటివ్ డాక్టర్ జీవీస్ బాబు సంస్థ జనరల్ సెక్రటరీ కవితా రాణిలకు ఫౌండర్ ఆనందన్ ల సమక్షంలో అప్పగించారు.ఈ పాపకు సంబంధించి ఎవరైనా వచ్చి ఇబ్బంది పెట్టినచో చైతన్య స్వచ్ఛంధ సేవా సంస్థ మరియు మహాకార్య ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.




# ఉపాధ్యాయుల బకాయిలను వెంటనే చెల్లించాలి

## - ఎపిటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు శ్యాంసుందర్ రెడ్డి




**ప్రొద్దుటూరు ప్రతినిధి మేజర్ న్యూస్ :** రాష్ట ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయులకు సంబంధించిన ఆర్థిక బకాయిలు వెంటనే చెల్లించాలని ఎపిటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎ.శ్యామ్ సుందర్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక ఎపిటిఎఫ్ ప్రాంతీయ కార్యాలయంలో ముఖ్యకార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎపిటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు శ్యామ్ సుందర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లకు గత నాలుగు సంవత్సరాలుగా రావలసిన ఆర్థిక పరమైన బకాయి లను చెల్లించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరి స్తోందన్నారు. 2018 నుండి రావలసిన కరువు బత్యం బకాయిలను చెల్లించాల న్నారు.11వపిఆర్సీ బకాయిలను వాయిదాల పద్ధతి లో కాకుండా ఒకేసారి చెల్లించాలన్నారు. పిఎఫ్ ఋణాలను 9 నెలలుగా చెల్లించలేదన్నారు. ఎపిజిఎల్ఐ ఋణా లను, పైనల్ పేమెంట్ లను రెండు సంవత్సరాలుగా చెల్లించలేదన్నారు. ఆర్జిత సెలవుల బిల్లులను ట్రజరీలకు సమర్పించి రెండు సంవత్సరాలైనా నగదు చెల్లించలేదన్నారు. సంవత్సరాల తరబడి జాప్యం చేయడం వల్ల ఉద్యోగ, ఉపాధ్యాయులు తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొం టున్నారన్నారు. ప్రతి నెలా 1 వ తేదినా ఉద్యోగుల జీతాలు, పెన్షన్లను చెల్లించాలన్నారు. 12 వ పిఆర్సీ కమీషన్ వెంటనే భాధ్యతలు చేపట్టాల న్నారు. మధ్యంతర బృతిని ప్రకటించాలన్నారు. ఈ సమావేశంలో రాష్టకౌన్సిలర్ శ్రీనివాసరెడ్డి, జిల్లా కార్య దర్శి రమేష్ రెడ్డి, జిల్లా కౌన్సిలర్లు వెంక టేశ్వర్లు,క్రిష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల చైర్మన్ శ్రీ నాదెండ్లమనోహర్‌ని అక్రమంగా అరెస్ట్ తీవ్రంగా ఖండిస్తున్నాం

## రాష్ట్ర కార్యదర్శి ముఖరమ్ చాన్

**రాజంపేట ప్రతినిధి మేజర్‌న్యూస్ :** జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల చైర్మన్ నాదెండ్ల మనోహర్ అక్రమ అరెస్టు తీవ్రంగా ఖండిస్తున్నాం.అన్ని ముఖ రమ్ చాన్ రాష్ట్ర కార్యదర్శి రాజంపేట పార్లమెంటరీ ఇంచార్జ జనసేన పార్టీ ఇంచార్జ్ అన్నారు ఈ సందర్బంగా, సూర్య ప్రతినిధి తో మాట్లాడుతూ నాదెండ్ల మనోహర్ విశాఖ టైకూన్ కూడలి సమస్యపై నిరసన తెలుపుటకు నోవాటెల్ హోటల్ నుండి బయలుదేరగ పోలీసు అడ్డుకున్నారు అప్రజాస్వామ్యంగా నాయకుల కు అరెస్ట్ చేయడం ఈ ప్రభుత్వానికి సిగ్గు చేటు.వైఎస్ఆర్సిపి విశాఖ ఎంపీ రియల్ ఎస్టేట్ ప్రాజెక్టుకు వాస్తు దోషాలు ఉండడం వల్ల ఆ కూ డలిని మూసి వేయడం జరిగింది.అందులకు గాను ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్న సందర్భంగా. జనసేన పార్టీ నాయకులు నాదెండ్ల మనోహర్ ఆధ్వర్యంలో ప్రజల పక్షాన శాంతియుతంగా ట్రాఫిక్ అంతరాయం కాకుండా నిరసన కార్యక్రమాన్ని చేపట్టుతామని ఎంత చెప్పిన పోలీసు ఉన్నతాధికారులు వినక అక్రమ అరెస్టులు చేయడం జరిగిందిప్రజాస్వామ్యంలో నిరసనలు తెలిపే హక్కు కూడా మాకు లేదా. ప్రతిపక్షాలు ప్రభుత్వ ప్రజా వ్యతిరేక నిర్ణయాలను నిరసనల ద్వారా తమ హక్కులను వినిపిస్తాయి. చాలా దారు ణం ఈ ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి ప్రతిపక్షాల పట్ల వ్యవహరిస్తున్న తీరు చాలా అమానుషం దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం. ప్రజల సంక్షేమం కోసం పని చేయాల్సిన వైఎస్ఆర్సిపి ప్రభుత్వం ఈరోజు సొంత నాయకులు జేబులు నింపుకునే దానికి రియా ల్టర్లుగా మారి మరి రాష్ట్ర సంపాదన దోచుకున్న పరిస్థితులు వీటిని నిరసనల ద్వారా ప్రతిపక్షాలు తెలియజేసే కార్యక్రమం తలపెట్టితే పోలీసు వ్యవస్థ ద్వారా గొంతునొకే కార్యక్రమం ప్రభుత్వం చేస్తుంది. మొత్తానికి నాదెండ్ల మనోహర్ అక్రమ అరెస్ట్ జనసేన పార్టీ రాజంపేట వారి తరఫున తీవ్రంగా ఖండిస్తూ ఈ ప్రభుత్వానికి నూకలు చెల్లాయి 2024 సార్లు ఎన్నికల్లో రాష్ట్రంలో అందరూ సమిష్టిగా పనిచేసి ఈ వైఎస్ఆర్సిపిని కచ్చితంగా ఓడిస్తారని తెలియపరుచుకుంటున్నా. అపద్దపు హామీలతో ఏర్పడ్డ ఈ ప్రభుత్వం అన్ని శాఖలను నిర్వీర్యం చేస్తూ నీళ్లునియమాలునిధులలోకూడా వాటాలు పంచుకొని రాష్ట్రాన్ని ఒక మురికికుంటలా తయారు చేసిన ఘనత ఈ ప్రభుత్వాన్ది ప్రజా సమస్యల తీర్చాల్సిన ప్రభుత్వమే సమస్యలను సృష్టిస్తూ ప్రజలను అయోమయంలోకి నేట్టేస్తుంది ఇది ఎం తవరకు సమంజసము నాలుగున్నర సంవత్సరాలు పూర్తిగా ప్రతిపక్షాల గొంతు నొక్కే కార్యక్రమం చేశారు కాని ప్రజా ఉపయకరమైన ఏ కార్యక్రమ మైనా చేయలేని ప్రభుత్వం ఈ రాష్ట్రం గతంలో ఎప్పుడు చూసి ఉండదు. నాయకులు రియాక్టర్లుగా మారినప్పుడు ఆయా రాష్ట్రాలు బాగుపడిన సందర్భాలు తక్కువ దీన్ని జనసేన పార్టీ తరఫున తీవ్రంగా ఖండిస్తున్నాం నాదెండ్ల మనోహర్ ని విడుదల చేయకపోతే రాష్ట్ర వ్యాప్తంగా నిరసనలు తెలుపుతామని అన్నారు




# శివోహం ఆధ్వర్యంలో అన్నదానం కార్యక్రమం



**ప్రొద్దుటూరు ప్రతినిధి మేజర్‌న్యూస్ :** శివోహం అన్నప్రసాద సేవా సంఘం ఆధ్వర్యంలో సోమవారం స్థానిక అగస్త్యేశ్వరాలయ ప్రాంగణంలో అన్నదానం నిర్వహించామని సంఘం అధ్యక్షుడు శెట్టిపల్లె రాంప్రసాద్ రెడ్డి తెలిపారు. బుశెట్టి ధనలక్ష్మమ్మ, శ్రీరాములు కుమారుడు బుశెట్టి రామ్మోహన్ రావు, కోడలు లక్ష్మీలత, అదేవిధంగా శెట్టిపల్లె సిద్దారెడ్డి, లక్ష్మిదేవి, కుమారుడు సిద్దేశ్వరరెడ్డి, కుమార్తె సంధ్య, అల్లుడు సందీప్ రెడ్డి సహకారంతో నిర్వహించిన ఈ అన్నదాన కార్యక్రమంలో దాదాపు 800 మంది పాల్గొని అన్నప్రసాదం స్వీకరించారని వివరించారు. కార్తీక మాస చివరి సోమవారం సందర్భంగా భక్తుల మద్దతు ఎక్కువగా లభించడం సంతోషకరమైన విషయమన్నారు. ఈ కార్యక్రమంలో శివోహం అన్నప్రసాద సేవాసంఘం ఉపాధ్యక్షులు మురుకూటి సూర్యనారాయణ రెడ్డి, సభ్యులు లింగారెడ్డి, విష్ణు నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# అంధుల ఆశ్రమంలో అన్నదానం



**పులివెందుల అర్బన్ మేజర్ న్యూస్ :** పులివెందుల పట్టణం కచేరీ రోడ్ శ్రీ వీర అంధుల ఆశ్రమం యందు మంజుల. ప్రమీల మొదటి వర్ధంతి సందర్బంగా భర్త కుళ్లాయప్ప, కుమారులు నాగమునీంద్ర, కులశేఖర కుటుంబ సభ్యుల చేతుల మీదగా అన్నదాన కార్యక్రమం చేశారు. ఈ సందర్భంగా దాతలు మాట్లాడుతూ నిరాశ్రయులకు ఒక పూట అన్నదానాన్ని నిర్వహించడం పట్ల సంతోషాన్ని వ్యక్తం చేయడం జరుగుతుందని. ప్రతి ఒక్కరు సేవాభావంతో అందులకు సేవలు అందించడం శుభ పరిణామం అని ప్రతి ఒక్కరిలోనూ సేవ తత్వం అలవర్చుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమం లో ఆశ్రమం నిర్వాహకులు అనిమేల రామ మోహన్ తదితరులు పాల్గొన్నారు

# అయ్యప్ప స్వామి గ్రామోత్సవం

**ప్రొద్దుటూరు ప్రతినిధి మేజర్‌న్యూస్ :** స్థానిక ఎర్రగుంట్ల రోడ్డు లో పెన్నా నది తీరం నందు వెలసిన శ్రీ అయ్యప్ప స్వామి దేవస్థానం వారి ఆధ్వర్యంలో మంగళవారం సాయంత్రం 4గంటలకు అయ్యప్ప గుడి వద్ద నుండి అమ్మవారిశాల వీధి, బంగారు అంగల్ల బజార్, దర్గా బజార్, సుందరాచార్యుల వీధి, గాంధీ రోడ్డు, హోమస్ పేట, శివాలయం వీధి, లైట్ పాలెం సర్కిల్, వెదుర్ల బజార్, గౌరమ్మ కట్ట వీధి మీదుగా తిరిగి అయ్యప్పస్వామిగుడిచేరునని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కేరళ వాయిద్యం, చెక్కభజన, కోలాటం కలదని పేర్కొన్నారు. కావున ఈ కార్యక్రమంలోపట్టణంలోనిమాలధారణచేసిన అయ్యప్ప స్వాములు, మహిళలు, పట్టణ ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

# లారీ, కారు ఢీ ఒకరు మృతి, ఇంకొకరికి గాయాలు

**రైల్వే కోడూరు మేజర్‌న్యూస్:** రైల్వే కోడూరు పట్టణంలో మామిడి కాయల మార్కెట్ యార్డ్ ప్రధాన రహదారి లో నేషనల్ హైవే పైన ఆదివారం రాత్రివేళ లారీ పోతుండగా వెనక నుండి కారు ఢీకొట్టడంతో ఒకరు మృతి చెందగా మరొకరికి గాయాలయ్యాయి. మృతుడు పాలెం కోట గణేష్ ,బొజ్జవారి పల్లి పంచాయతీ బంగ్లామెట్టకు చెందిన గ్రామస్తుడు. కారు డ్రైవర్ చిన్న ఏడుకొండలు కు కాలు విరగడంతో మెరుగైన చికిత్స కోసం తిరుపతి రుయా హాస్పిటల్ కు తరలించారు. రైల్వే కోడూరు పోలీసు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



# ఘనంగా ప్రపంచ మానవ హక్కుల దినోత్సవ వేడుకలు



**ప్రొద్దుటూరు ప్రతినిధి మేజర్ న్యూస్ :** స్థానిక పట్టణంలోని వివేకానంద కాలనీలో శ్రీ,జయశ్రీ జూనియర్ కాలేజ్ వేదికగా ఆదివారం లోకాసమస్త హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఆఫ్ ఇంటర్నేషనల్ లిబరేషన్ సంస్థ ఆధ్వర్యంలో సంస్థ ఫౌండర్, జాతీయ చైర్మన్ జి.పి.నరసింహులు సూచనల మేరకు ప్రపంచ మానవ హక్కుల దినోత్సవ వేడుక ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సంస్థ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర వైస్ చైర్మన్ పామిడి వీరయ్య, సెక్రటరీ రాము నాయుడు, రాయలసీమ జిల్లాల రీజినల్ సెక్రటరీ జె.శ్రీనివాసులు, డైరెక్టర్ జె.రామ సుబ్బయ్యలు మాట్లాడుతూ సమాజసేవే ధ్యేయంగా రాజ్యాంగ రచయిత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా ప్రజలందరికి వారి ప్రాథమిక హక్కుల గురించి తెలియజేసి చైతన్యవంతులుగా చేయడమే మా సంస్థ ప్రధాన లక్ష్యమని తెలిపారు.సమాజంలో ప్రజలు వారి హక్కుల గురించి సరియైన అవగాహన లేక ప్రతినిత్యం వారి హక్కులను కాల రాసుకుంటు న్నారని తెలిపారు. రాయలసీమ జిల్లా ల ఎగ్జిక్యూటివ్ మెంబర్ పి.రామచంద్ర కడప జిల్లా చైర్మన్ బి.వెంకట్ యాదవ్, డైరెక్టర్ ఎన్.సి.ఓబులయ్య, వైస్ చైర్మన్ కె.ఉదయ్ భాస్కర్ లు మాట్లాడుతూ 1948, డిసెంబర్ 10వ తేదీన ప్రపంచ మానవ హక్కుల దినోత్సవం ఏర్పడింది అని,1993-94 వ సంవత్సరంలో మానవ హక్కుల పరిరక్షణ చట్టం ఏర్పడిందని తెలిపారు.సమాజంలో వివిధ వర్గాల ప్రజలు నిత్య జీవితంలో హక్కులపై అవగాహన లేక ఎదుర్కొంటున్న ఇబ్బందులను గుర్తించి, వారి హక్కులను పరిరక్షించడంలో లోకాసమస్త హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఆఫ్ ఇంటర్నేషనల్ లిబరేషన్ సంస్థ గట్టి పునాదులు వేస్తుందని తెలియజేశారు.ప్రతి ఒక్కరు తమ హక్కుల సంరక్షణకు నిర్భయంగా నిలబడి పోరాడవలసిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. కడప జిల్లా మహిళా విభాగ కో-ఆర్డినేటర్ పి.శారద,సెక్రటరీబి.లలితమ్మ, అనంతపురం జిల్లా మహిళా విభాగసెక్రటరీకె.కృష్ణవేణి లు మాట్లా డుతూ ప్రస్తుత సమాజంలో బాలికలు, మహిళలు ఎక్కువ శాతంలోతమ హక్కు లను కాల రాసుకుంటున్నారని తెలిపారు. మహిళలకు వారి హక్కుల పై అవగాహన కలిగి చైతన్యవంతులయ్యే విధంగా, సమాజంలో మహిళలపై జరిగే అఘాయిత్యాలను ఎదుర్కొనే విధంగా లోకాసమస్త హ్యూమన్ రైట్స్ ఆధ్వర్యంలో మరిన్ని అవగాహన సదస్సులు నిర్వహించడానికి మా శక్తి మేర కృషి చేస్తామని తెలిపారు. ప్రొద్దు టూరు పట్టణ చైర్మన్ ఎన్.సుధీర్‌కుమార్,నియోజకవర్గచైర్మన్ జె.చంటి, వైస్‌చైర్మన్‌కె.బాదుల్లా,కోఆర్డినేటర్ సి.వి.కళ్యాణ్, వర్కింగ్ చైర్మన్ పి.రమేష్, జనరల్ సెక్రెటరీ ఏ.వి.సుబ్బయ్య,సెక్రటరీపి.నాగరాజు, జాయింట్ సెక్రటరీబి.హరి, పి.లక్ష్మీ నరసింహ కడప పట్టణ చైర్మన్ సి.మల్లికార్జున్‌రెడ్డి,జనరల్ సెక్రెటరీ డి.దయానంద ప్రసాద్, వైస్ చైర్మన్ బి. అభితేజ,జమ్మలమడుగు పట్టణ చైర్మన్ బి.నరసిం హులు పాల్గొన్నారు.

# చంద్రబాబుతోనే ఏపీ ప్రజల భవిష్యత్తుకు గ్యారెంటీ

### బి.టెక్ రవి తో అడుగేద్దాం - మారెడ్డి జయభరత్ రెడ్డి



**తొండూరు మేజర్‌న్యూస్ :** పులివెందుల నియోజకవర్గంలోని తొండూరు మండలంలో చంద్రబాబు తోనే ఏపీ ప్రజల భవిష్యత్తుకు గ్యారెంటీ అని మదురు గ్రామంలో బాబు షూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ అని బీటెక్ రవితో అడిగేద్దాం అనే కార్యక్రమాలు మా రెడ్డి జయ భరత రెడ్డి టిడిపి తొండూరు మండల ఇంచార్జ్ శివ మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా సోమవారంఇంటింటికి తిరుగుతూ టీడీపి-జనసేన ఉమ్మడి మ్యానిఫెస్టో లోని సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరిస్తూ,వారి కష్టాలను తెలుసుకుంటు, వైకాపా రాక్షస పాలన ధోరణిని ప్రజలకు వివరిస్తూ టీడీపీ మేనిఫెస్టో కరపత్రాలను పంచుతూ రాబోయే ఎన్నికల్లో తెదేపాకు ఓటు వేసి తెలుగుదేశం పార్టీ ని గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించిన పులివెందుల టీడీపీ ఇంచార్జ్ బీటెక్ రవి సోదరుడు తొండూరు మండల పరిశీలకుడు మారెడ్డి జయభరత్ రెడ్డి. ఈ కార్యక్రమంలో తొండూరు మండల టీడీపీ ఇంచార్జ్ శివమోహన్ రెడ్డి, ,మదురు టీడీపీ నాయకులు ఆదర్శ నారాయణ, గోపాల్, మిద్దె మురళి,తదితర టీడీపి నాయకులు, టీడీపి కార్యకర్తలు ,ప్రజలు పాల్గొన్నారు.



# శంభో శంకర.. హరహర

### భక్తులతో పోటెత్తిన శివాలయాలు - ఘనంగా కార్తీక మాస పూజలు

### తెల్లవారుజాము నుంచే దీపాలు వెలిగించిన మహిళలు





**దువ్వూరు, మేజర్ న్యూస్ :** శంభో శంకర హర హర మహా దేవ అంటూ భక్తులు ప్రణమిల్లారు. శివనామ స్మరణతో శైవక్షేత్రాలు మార్మోగాయి. సోమ వారం కార్తీక చివరి సోమవారం కావడంతో మం డల పరిధిలోని పాత దువ్వూరు లోని భీమలింగేశ్వర స్వామి, గోపులాపురం క్రాస్ రోడ్డు వద్ద గల శివాలయం నందు, పుల్లారెడ్డిపేట గ్రామంలోని శివాలయం నందు, గుడిపాడు, చింతకుంట ,గొల్లపల్లె, పెద్ద సింగన పల్లె, నీలాపురం గ్రామ సమీపంలో వెలసిన కోనరాయుడుస్వామి,కానగూడూరు,ఇడమడక, తదితర గ్రామాలలో వెలిసిన శివాలయాల యందు, నల్లమల్ల కొండల్లో వెలిసి ఉన్న మల్లె గుండంలోని శివపార్వతులకు, తెల్లవారుజాము నుంచి పెద్ద ఎత్తున భక్తులు చేరుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళలు తెల్లవారుజాము నుంచే కార్తీక దీపాలను వెలిగించితమనుకాపాడాలనిపరమశివుని భక్తిశ్రద్ధలతో ప్రార్థించారు. మధ్యాహ్నాము అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు రాత్రికి హరి భజనలు చేశారు

# మండల సచివాలయుల పరిధిలో 15వ తేదీ నుండి ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం



**కలసపాడు మేజర్‌న్యూస్ :** కలసపాడు మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని ఈనెల 15వ తేదీనుండిప్రారంభిస్తారని ఎంపీడీవో మహబూబ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె విలేకర్లతోమాట్లాడుతూమొదటగాశంఖవరంఉన్నత పాఠశాలలో లింగారెడ్డి పల్లిసచివాలయపరిధిలోఉన్న క్రీడాకారులందరూ 15వ తేదీన జరిగే ఆడదాం కార్యక్రమానికి సంసిద్ధం కావాలని ఆమె తెలిపారు. ఆయా పరిధిలో ఉన్న పంచాయతీ సెక్రటరీలు వాలంటీర్ అందరూ సిద్ధంగా ఉండాలని తెలిపార.

# అనారోగ్యంతో జెర్సీ ఆవు మృతి



**చిన్నమండెం మేజర్ న్యూస్ :** మండలంలోని కొత్తపల్లి గ్రామపంచాయతీలో గల శ్రీరామ్ నగర్ కాలనీలో విజయనగరం శ్రీనివాసులు అనే రైతు జెర్సీ ఆవు సోమవారం అనారోగ్యముతో మృతి చెందినట్లు రైతు శ్రీనివాసులు తెలిపాడు. గత మూడు రోజుల్లో క్రితం ఆవు ఒక బుల్లి దూడకు జన్మనిచ్చి అనంతరం మ్యాయ పడనందువల్ల చిన్నమండెం వెటర్నరీ డాక్టర్కు ఫోన్ చేయడంతో కొత్తపల్లి గ్రామానికి చెందిన సంబంధిత అధికారి వచ్చి ఆ మ్యాయ్ తీసిన తర్వాత జెర్సీ ఆవు నేత తినకుండానిలవలేకపోవడంతో కింద పడిపోవడం జరిగినట్లు రైతు తెలిపారు తర్వాతఆవుమృతిచెందడంతో95000 విలువచేసే జెర్సీ ఆవు మృతి చెందడం పట్లఆకుటుంబీకులుచాలాబాధాకరంగా బాధపడడం జరిగినట్లు ఆ గ్రామస్తులు తెలిపారు ఆ రైతును ప్రభుత్వం వారు ఆదుకోవాలని వారి కోరారు

# నాదేండ్ల మనోహర్ ఆక్రమ అరెస్టును ఖండించిన జనసైనికులు

**పీలేరు రూరల్ మేజర్‌న్యూస్ :** జనసేన పార్టీ నాదెండ్ల మనోహర్ను అక్రమంగా విశాఖపట్నంలో అరెస్టు చేయటం అన్యాయమని ఉమ్మడి చిత్తూరు జిల్లా కార్యదర్శి కలపరవి పీలేరు నియోజకవర్గం జనసేన పార్టీ నాయకులు తీవ్రంగా ఖండించడం జరిగింది. ఈ సందర్భంగా కలప రవి మాట్లాడుతూ ఈ ప్రభుత్వానికి పోయే కాలము దగ్గర పడింది ఇలాంటి నీచమైన అక్రమంగా మా నాయకులను అరెస్టు చేయటం ఎంతవరకు సమంజసం ఇలాంటి అరెస్టులకు మా జనసేన పార్టీ భయపడదని అతి తొందరలోనే జనసేన పార్టీ రాష్ట్ర ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెబుతుందని వెంటనే నాదెండ్ల మనోహర్ ను విడుదల చేసి క్షమాపణలు చెప్పాలని లేని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగానిరసనలుతెలియజేస్తామని కలప రవి అన్నారు. ఈ కార్యక్రమంలోపీలేరుమండల అధ్యక్షుడు మోహన్ కృష్ణకే.వీ పల్లి మండల అధ్యక్షుడు మహేష్, పీలేరు ఉపాధ్యక్షుడు గురు మోహన్ ధన శేఖర్ ప్రధాన కార్యదర్శి గజేంద్రపవన్ కార్యదర్శులునవీన్ హరీష్, షఫీ, గాయత్రి, వాయల్పాడు అధ్యక్షులు పూల ప్రభాకర్, చిరు యువత అధ్యక్షుడు గౌస్ బాషా పాల్గొన్నారు




# సామాజిక సాధికారి బస్సు యాత్రను జయప్రదం చేయండి

### - ఎమ్మెల్యే మేడామల్లి కార్జున రెడ్డి



**రాజంపేట ప్రతినిధి మేజర్‌న్యూస్ :** రాజంపేట నియోజకవర్గంలోని వైఎస్ఆర్సిపి నాయకులకు, ప్రజా ప్రతినిధులకు కార్యకర్తలకు పాత్రికేయ మిత్రులకు తెలియ జేయడం ఏమనగా రేపు అనగా 12వ తేదీన రాజంపేట శాసనసభ్యులు మేడా వెంకట మల్లికార్జున రెడ్డి ఆధ్వర్యం లో సామాజిక సాధికార బస్సు యాత్ర రాజంపేట టౌన్ మన్నూరు లో శ్రీ యల్లమ్మ దేవాలయం నుంచి పాత బస్టాండ్ వై.ఎస్.ఆర్. సర్కిల్ వరకు జరుగుతుంది. ఈ కార్యక్రమానికి డిప్యూటి సి.ఎం. అంజాద్ బాష , సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి శ్రీ మేరువ నాగార్జున , పార్లమెంట్ సభ్యులు శ్రీ పెద్దిరెడ్డి మిధున్ రెడ్డి , ఉమ్మడి జిల్లా చైర్మన్ అకేపాటిఅమర్నాథ్ రెడ్డి , పార్లమెంట్ సభ్యులు శ్రీ నందిగామ సురేష్ , బుట్ట రేణుక కర్నూల్ ఎం.ఎల్.ఎ హాఫీజ్‌ఖాన్‌పలువురు ప్రజా ప్రతినిధులు హాజరవుతారు. కావున ఈ బస్సు యాత్రలో అందరూ పాల్గొని జయప్రదము చేయవలసినదిగా కోరుతూయస్‌సిఎస్టీ బీసీ మైనారిటీలకు ప్రభుత్వము అనేక సంక్షేమ పథకాల ద్వారా సమాన ప్రాతిపదికగా అందరికీ లబ్ధి చేకూర్చడం జరిగింది. మంత్రి పదవులు మొదలుకొని స్థానిక సంస్థల పదవులు వరకుఅన్నివర్గాలకు సమ ప్రాధాన్యత కల్పించిన ఘనత మన ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికి దక్కుతుంది.గడిచిన నాలుగునర సంవత్సరములలో జగనన్నయస్ సియస్‌టిలకు పెద్దపీట వేశారు. మైనార్టీలకు సామాజికంగా ఆర్థికంగా రాజకీయంగా అన్ని రంగాల్లో అభివృద్ధికి ముఖ్యమంత్రిజగన్మోహన్‌రెడ్డి ఎనలే నికృషిచేశారు. కావున మైనార్టీ లు పార్టీకార్యకర్తలునాయకులు ప్రజా ప్రతినిధులువైఎస్ఆర్సిపి అభిమానులు అందరూ కలిసి అనగా 12వ తేదీనజరగబోయేటువంటి రాజంపేట టౌన్ మన్నూరులో శ్రీ యల్లమ్మ దేవాల యం నుంచి ప్రారంభమవుతున్న మాజిక సాధికారిక బస్సు యాత్రలో అందరూ పాల్గొని జయప్రదం చేయాలనీ తెలిపారు.

సూర్య
www.suryaa.com
మంగళవారం
12 డిసెంబర్ 2023

## వైభవంగా అయ్యప్ప స్వామి ఆరాటోత్సవం



**కలికిరి మేజర్ న్యూస్:** కలికిరి మండల కేంద్రంలో దీక్ష లో ఉన్న అయ్యప్ప స్వాములుఅయ్యప్పస్వామిఆరాటోత్సవంఘనంగానిర్వహించారు. గత కొద్ది రోజులుగాఅయ్యప్పస్వామిదీక్షలతోపట్టణంలోఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. దీనిలో భాగంగా భక్తులు అయ్యప్ప స్వామి ఉత్సవమూర్తిని పట్టణంలో సోమవారం ఊరేగించారు. భక్తులు స్వామివారి నామస్మరణతో ఊరేగింపులో పాల్గొన్నారు. కలికిరిమండలం లోని అయ్యప్ప మందిరం నుంచి ప్రారంభమైన ఊరేగింపు పురవీధుల మీదుగా నాలుగు రోడ్ల కూడలి వరకు కొనసాగింది. మండలప్రజలుస్వామివారికికొబ్బరికాయలు,కర్పూర హారతులు సమర్పించారు.అనంతరంతిరిగిమందిరానికితీసుకొచ్చారు. దీనినే అయ్యప్ప ఆరాటోత్సవంగాభక్తులు పిలుస్తుంటారు. ఈ కార్యక్రమం లో పోలీస్ సిబ్బంది మనోహర, వెంకటసిద్దులు, పెద్ద సంఖ్యలో భక్తులు అయ్యప్ప స్వామి సేవలో పాల్గొన్నారు.

## కాశి నాయన మండలంలో పల్లె పల్లెకు పాదయాత్ర

**బద్వేల్ మేజర్న్యూస్ :** బద్వేల్ నియోజకవర్గం పల్లె పల్లెకు పాదయాత్ర ఐదవ రోజు చేపట్టిన టిడిపి నియోజకవర్గ సమన్వయకర్త రితీష్ కుమార్ రెడ్డికాశినాయనమండలంలోనిఆకుల నారాయణ పల్లె నుండి మొదలుకొని సావిశెట్టిపల్లె ఇటుకులపాడు అక్కంపేట అమ్మగంపల్లి కేశపురం వంక మరి వద్దమాను వరకు పాదయాత్రను కొనసాగించారు ఈ పాదయాత్ర కొనసాగించే క్రమంలో ఈ గ్రామంలో నివసించేటువంటి ప్రజల యొక్క పూర్తి సహాయ సహకారాలను అందుకుని ఆ గ్రామ ప్రజల యొక్క సమస్యలను తెలుసు కుని వారిని కచ్చితంగా పరిష్కరిస్తామని ప్రస్తుతం ఉన్నటువంటి ప్రభుత్వం అయితే ఏమైతే ఉందో ఆ ప్రభుత్వ పాలన దృష్టిలోఉంచుకొనిఈ ప్రభుత్వం కన్నా తన ప్రభుత్వము మంచి లక్ష్యాలను కామాఉద్దేశాలను కలిగి ఉందని ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వ్యవసాయదా రులకుమద్దతుధరలులభించే అటువంటి విధంగా మంచి నీటి ఇబ్బందులు లేకుండా కరెంటు కొరతలు ఏవి లేకుండా మంచి మంచి ప్రభుత్వ పథకాలను కచ్చితంగా ప్రవేశపెడతామని ప్రజలందరి సమక్షంలో బడుగు బలహీన వర్గాలకు శ్రామికులకు వ్యవసాయదారులకు మంచిమంచి ప్రభుత్వ పథకాలను ప్రవేశపెట్టి అందరి యొక్క అభ్యున్నతికి తోర్పడతామని తెలుగుదేశం పార్టీ బద్వేల్ నియోజకవర్గ సమన్వయకర్త రితీష్ తెలుగుదేశం పార్టీ బొజ్జ రోశయ్య తెలియజేశారు

## మహానంది పల్లెలో ఘనంగా కార్తిక చివరి సోమవార వేడుకలు...



**కలసపాడు మేజర్న్యూస్ :** కలసపాడు మండలంలోని మహానంది పల్లి గ్రామం లో కార్తీక మాస చివరి వేడుకలను, సర్పంచ్ దేవసాని సృజన శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అన్నదాన కార్యక్రమాన్ని గాజులపల్లె వెంకటసుబ్బారెడ్డి మరియు లెక్కాకుల వెంకటసుబ్బయ్య నేతృత్వంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ సంవత్సరం ఆంజనేయ స్వామి దేవాలయం వద్ద కార్తీక మాసంలో అన్నదాన కార్యక్రమము అలాగే హనుమాన్ జయంతి, శ్రీరామనవమి, వినాయక చవితి, శబరిమలై పోయేటువంటి వారు మాలేసిన అయ్యప్పలు కూడా ఇక్కడ భక్తిశ్రద్ధలతో వారి పూజా కార్యక్రమాలు నిర్వహిస్తూ ఉంటారని తెలిపారు. అన్ని పండుగలను గ్రామమంతా కలిసిమెలసి నిర్వహిస్తూ ఉంటామని తెలిపారు. ఈ ఆలయ చుట్టూ చక్కటి చెట్లతోనూ ఆలా అధికమైన వాతావరణంలో ఆధ్యాత్మికంగా ఉండేందుకు చుట్టు పరిసరాలను శుభ్రం చేసేందుకు ఆలయ ధర్మకర్తలు ముందుకు వచ్చి వారికి తోచిన సహాయం చేస్తూ ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ పెద్దలు అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు.



## అక్రమ లేవుట్లపై చర్యలు తీసుకోవాలని స్పందనలో ఫిర్యాదు

– అనధికారిక లేవుట్లను నిర్మించి ప్రభుత్వాన్ని,ప్రజలను మోసం చేస్తున్న రియల్టర్లు



**మదనపల్లె,మేజర్న్యూస్ :** మదనపల్లి మండలం, పొన్నుటీపాలెం రెవెన్యూ గ్రామం సత్ సంగ్ సేవాసంస్థ వెనుక అనధికారిక లేవుట్ నిర్మించారని ఇది చట్ట వ్యతిరేకమని దీనిపైన సమగ్ర విచారణ జరిపించాలని సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి కె.మురళి,జై భీమ్ భారత్ పార్టీ జిల్లా నాయకులు కొన భాస్కర్ నేడు అన్నమయ్య జిల్లా కలెక్టర్ కార్యాలయంలో స్పందన కార్యక్రమంలో వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సత్సంగ్ వెనుక వేస్తున్న వెంచరుకు ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేవని,ల్యాండ్ కూడ కన్వర్షన్ కాలేదని,ఈ వెంచర్ వేసే స్థలం కూడా సర్వే నెంబర్ మార్చి అమ్మకాలు చేస్తున్నారన్నారు.సర్వే నెంబర్ మార్చి సైట్ అమ్మడం వల్ల కొనుగోలుదారులు భవిషత్తులో సమస్యలు ఎదుర్కొంటారని,రియల్టర్లు వారి వ్యాపారం చేసుకోవడం కోసం అధికారులను మేనేజ్ చేసి అక్రమ వ్యాపారాలు చేస్తున్నారని, ఇలాంటి వెంచర్లలో సైట్ కొంటే భవిషత్తులో ఇంటిపైన మార్ట్ గేజ్ లోన్ కూడా చేయడానికి అవకాశముండదని,కావున కొనుగోలుదారులు ఇలాంటి వేంచర్లలో సైట్ కొనుగోలు చేయవద్దన్నారు.ఈ అనధికార లేవుటుపైన జిల్లా కలెక్టర్ అయినా స్పందించి వెంటనే సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు.

## అనుమానాస్పదంగా వ్యక్తి మృతి : కేసు నమోదు



**సుండుపల్లి మేజర్న్యూస్ :** సుండుపల్లి మండల కేంద్రంలో సోమవారం ఉదయం అనుమాన స్పదంగా వ్యక్తి మృతి చెందినట్లు రాయచోటి రూరల్ సిఐ తులసి రామ్, ఎస్సై రామకృష్ణారెడ్డిలు తెలిపారు. సోమ వారంతెల్లవారు జామున రోడ్డు పక్కన మండల కేంద్రానికి సమీపంలోని దూది హరిజన వాడకు చెందిన వెంకటేష్ (35) శవాన్ని చూసి స్థానికులు సమాచారంఇవ్వడంతో పోలీసులు రాయచోటిప్రభుత్వ ఆసుపత్రికి పోస్టు మార్టం నిమిత్తం తరలించామన్నారు. తలకు బలమైన గాయాలతో ఉన్నవ్యక్తిని పరిశీలించిఅనుమానస్పదమృతిగామృతునితమ్ముడుఆంజ నేయు లు ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. మృతి చెందిన వెంకటేష్ కు ముగ్గురు కుమారులు, నలుగురు కుమార్తెలు ఉన్నారు.

## శబరి మల మహా పాదయాత్ర దిగ్విజయం కావాలి

– సంఘీభావం తెలిపిన జే సి యస్ కన్వీనర్ కౌన్సిలర్ పార్నపల్లి కిషోర్

– బండి శ్రీనివాసులు రెడ్డి నేతృత్వంలో 8 తేదీ అంబకపల్లె నుంచి ప్రారంభమైన పాదయాత్ర...



**పులివెందుల మేజర్న్యూస్ :** వైయస్ జగన్మోహన్ రెడ్డి రెండోసారి సిఎం కావాలంటు ఈ నెల 8 తేదీ అంబకపల్లె నుంచి ప్రారంభమైన అయ్యప్ప స్వాముల మహా పాదయాత్ర నేడు కర్ణాటక సరిహద్దు చిత్తూరు జిల్లా శంకరా పురం వద్దకు చేరుకుంది. పాదయాత్ర కు జెసి యస్ కన్వీనర్ కౌన్సిలర్ పార్నపల్లి కిషోర్, రామ మోహన్, వైకాపా నాయకులుతో కలిసిసంఘీభావం తెలిపారు.వేముల మండలం పరిశీలకులు లింగాల రామలింగారెడ్డి పాదయాత్ర లో పాల్గొని సంఘీభావం తెలిపారు.శ్రీనివాసుల రెడ్డి పాదయాత్ర శబరిమల వరకు నిర్విఘ్నంగా కొనసాగాలని ఆకాంక్షించారు.అయ్యప్ప స్వాముల పాదయాత్ర కు దారి పొడవునా ఘన స్వాగతం లభించింది.ప్రతి గ్రామ సమీపంలోను పాదయాత్ర కు స్వాగతం పలుకుతూ హారతులు ఇచ్చి స్వాముల బృందంలో భాగస్వాములై ఊరేగింపు నిర్వహించి తమ భక్తిని చాటుకుంటున్నారు.అయ్యప్ప స్వాముల భక్తి గీతాలాపనతో మహాపాదయాత్ర మార్మోగి పోయింది.గత ఏడు సంవత్సరాలుగా శ్రీనివాసులు రెడ్డి బృందం పాదయాత్ర గా శబరిమల కు చేరుకోవడం విశేషం.ఈ ఏడాది జగన్ మోహన్ రెడ్డి మరోసారి ముఖ్యమంత్రి స్థానం అధిరోహించాలని పాదయాత్ర చేపట్టారు. పాదయాత్ర మొత్తం దాదాపు 24 రోజుల పాటు 800 కిలోమీటర్లు సాగనుంది.



## పామును తప్పించబోయి ఆటో బోల్తా...

– డ్రైవర్ కు తీవ్ర గాయాలు...



**ములకలచెరువు, మేజర్ న్యూస్ :** ములకలచెరువు మండలంలోని సోంపాల్యం సమీపంలో సోమవారం అదే గ్రామానికి చెందిన మల్లప్ప(35) చౌడసముద్రం నుండి ఆటోలో ములకలచెరువు వెళుతుండగా సంతకనం మిట్ట వద్దకు రాగానే ఆటోకు పాము అడ్డు రావడంతో పామును తప్పించబోయి ఆటో బోల్తా పడి ఆటోలో నుంచి మల్లప్ప కిందపడి కాళ్లు విరిగి తీవ్రంగా గాయపడ్డాడు. స్థానికులు గమనించి108 వాహనములో ములకలచెరువు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి ప్రథమ చికిత్స అనంతరం మదనపల్లి జిల్లా ఆసుపత్రికి తరలించి చికిత్స పొందుతున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

## కరువు తుఫాను వల్ల నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలి

ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎంవి సుబ్బారెడ్డి, పోతిరెడ్డి భాస్కర్ డిమాండ్



**మైదుకూరు మేజర్న్యూస్ :** కరువు తుఫాను వల్ల నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలి ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎంవి సుబ్బారెడ్డి పోతిరెడ్డి భాస్కర్ డిమాండ్ మైదుకూరులో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది సమావేశంలో రైతు సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పాల్గొని జిల్లాలో కరువు తుఫాను వల్ల నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. రైతులుతీసుకున్నపంటరుణాలు అన్నిటినీ రద్దుచేసి తిరిగిరుణాలుఇవ్వాలనికోరారు అలాగే వ్యవసాయ అధికారులుక్షేత్రస్థాయిపరిశీలన జరిపి నష్టపోయిన రైతులను గుర్తించి వారికి నష్టపరిహారం చెల్లించే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు చిలుంగారి పెద్ద పుల్లయ్య సిపిఐ మైదుకూరు నియోజకవర్గ కార్యదర్శి పి శ్రీరాములు భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు వీరయ్య ఆంధ్రప్రదేశ్రైతుసంఘం జిల్లా సమితి సభ్యులుజి రామ్మూర్తిగంగయ్యగోశెట్టి శ్రీరాములు జి శ్రీనివాసులుబంగారుకొండయ్య తదితరులు పాల్గొన్నారు అనంతరం ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా మహాసభల కరపత్రాలను విడుదల చేశారు రైతు సంఘం జిల్లా మహాసభలు డిసెంబరు 24 25 తేదీలయందుఎర్రగుంట్లలోనిర్వహించడం జరుగుతుందనిమహాసభలలోగత మూడు సంవత్సరాల నుండినిర్వహించినకార్యక్రమాలతో పాటురాబోవు మూడు సంవత్స రాలకు నూతన నాయకత్వాన్ని ఎన్నుకోవడం జరుగుతుంది అని ఈ మహాసభలు జయప్రదం చేయాలని పిలిపి ఇవ్వడం జరిగింది.

# మదనపల్లెలో ఘనంగా ప్రారంభమైన రాష్ట్రస్థాయి హాకీ టోర్నీ

– క్రీడాకారులు అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి – మున్సిపల్ చైర్ పర్సన్ మనుజా రెడ్డి



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** క్రీడలు విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపోంది స్థాయని మదనపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ మనుజా రెడ్డి పేర్కొన్నారు. సోమవారం స్థానిక బీటి కళాశాల హాకి గ్రౌండ్ నందు 67వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో అంతర జిల్లాల బాయ్స్ అండ్ గర్ల్స్14 ఏళ్ల లోపు రాష్ట్రస్థాయి హాకీ టోర్నమెంట్ పోటీలు మరియు స్టేట్ టీమ్ సెలక్షన్స్ ఘనంగా ప్రారంభమైయ్యాయి.3 రోజులు పాటు జరిగే ఈ పోటీల్లో 530 మంది హాకీక్రీడాకారులు 16 జిల్లాల నుండి పాల్గొనడం జరిగింది.ఇక్కడ నుండే రాష్ట్ర స్థాయిలో స్టేట్ టీంను ఎంపిక చేసి జాతీయ స్థాయిలో ఈనెల 27 నుండి పంజాబ్ రాష్ట్రం గ్వాలియరులో జరిగే పోటీలలో స్టేట్ టీమ్ పాల్గొననుంది.ఈ పోటీలకు ముఖ్య అతిథులుగా మదనపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ మనుజా రెడ్డి,23వ వార్డు కౌన్సిలర్ గిరిజా,జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీరామ పురుషోత్తం,స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి వసంత,మండల విద్యాశాఖ అధికారులు ప్రభాకర్ రెడ్డి,రాజగోపాల్,బీటీ కళాశాల ప్రిన్సిపల్ ఆనందరెడ్డి,ఎస్.ఐ హరిహర ప్రసాద్ తదితరులు హాజరైయ్యారు.ఈ సందర్భంగా తొలుత ఎన్సిసి క్యాటెట్ లో నుంచి మున్సిపల్ చైర్ పర్సన్ గౌరవ వందనాన్ని స్వీకరించారు.అలాగే 13 జిల్లాల హాకీ క్రీడాకారులు మార్చ్ ఫాస్ట్ నిర్వహించారు.అనంతరం మున్సిపల్ చైర్ పర్సన్ మనూజ రెడ్డి మరియు డీఈవో శ్రీరామ్ పురుషోత్తంలు ముఖ్య అతిధులతో కలిసి జాతీయ పతాకాన్ని క్రీడా పతాకాన్ని ఎగురవేశారు.అదే విధంగా స్వర్గీయ గిరిరావుకి పుష్పాలతో నివాళులర్పించి హాకీ క్రీడకు ఆయన అందించిన సేవలను కొనియాడారు.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ మనూజ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు విద్యతో పాటు క్రీడలలోనూ ప్రతిభతో రాణించటం ద్వారా ఉజ్వల భవిష్యత్తు వుంటుందని పేర్కొన్నారు హాకీ కి పుట్టినిల్లుగా పేరు గడించిన మదనపల్లెకి హాకీ క్రీడాకారులు తిరిగి జాతీయ స్థాయిలో మంచి గుర్తింపు తీసుకురావాలని ఆకాంక్షించారు.క్రీడాకారులు క్రీడా స్ఫూర్తితో తమ ప్రతిభను ప్రదర్శించి ఉన్నత స్థాయికి ఎదగాలని సూచిం చారు.డీఈవో శ్రీరామ పురుషోత్తం మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులను విద్యలోనూ మరియు క్రీడలలోనూ ప్రోత్సహిం చడానికి అన్నివిధాల ప్రోత్సాహకం అందిస్తుందని పేర్కొన్నారు.క్రీడల పట్ల ఆసక్తి ఉండి ప్రతిభ ఉన్నవారికి ఇలాంటి పోటీలు మంచి భవిష్యత్తుకు దోహదపడతాయన్నారు.ఎస్ జిఎఫ్ జిల్లా కార్యదర్శి వసంత మాట్లాడుతూ అంతర్జాతీయ స్థాయిలో హాకీ క్రీడకు బంగారు పథకాలు సాధించిన ధ్యాన్ చంద్ ఆడిన మైదానంలో విద్యార్థులు ఈ పోటీలలో పాల్గొన డం శుభపరిణామమన్నారు.ఈ పోటీలలో ప్రతిభకు కట్టం కడుతున్నామని ప్రకటించారు. ఎస్.ఐ హరిహర ప్రసాద్ మాట్లాడుతూ క్రీడాకారులు నిజాయితీగా తమ ప్రతిభను ప్రదర్శించి ఆడటం ద్వారా ఆత్మవిశ్వాసంతోపాటు మనోవికాసం పెరుగు తుందన్నారు.ప్రిన్సిపాల్ ఆనందరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు పుస్తకాలకే పరిమితం కాకుండా క్రీడల్లోను ప్రతిభను ప్రోత్సహించేందుకే ఈ పోటీలు నిర్వహిస్తోందని చెప్పారు.క్రీడాకారులుగా రాష్ట్ర జాతీయ స్థాయిలో ఉత్తమ ప్రతిభను ప్రదర్శించి మదనపల్లెకు పూర్వవైభవం తీసుకు రావాలన్నారు.కౌన్సిలర్ గిరిజ సాయి శేఖర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఇటు చదువును అటు క్రీడల్లోనూ పోటీపడుతూ ప్రతిభను చాటి చెప్పగలిగితే వారి భవిష్యత్తు అద్భుతంగా ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్టీయు రాష్ట్ర కార్యదర్శి ఆర్.వి.రమణ,ఎస్ఏపీఈ అండ్ ఆర్గనైజర్ టి.వి.ప్రసాద్, సీనియర్ పీఈటి రాంబాబు,స్థానిక యువ నాయకులు సాయి శేఖర్ రెడ్డి,మాజీ హాకీ పెడరేషన్ క్రీడాకారులు పాల్గొన్నారు.

# సోమవారం వరకు సాగిన చౌడేశ్వరి అమ్మవారి జ్యోతి మహోత్సవం

కన్నుల పండువగా అమ్మవారి గ్రామోత్సవం



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్ :** చౌడేశ్వరిదేవి జ్యోతి ఉత్సవాలను పట్టణంలో వైభవంగా నిర్వహించారు. ఆదివారంఅర్ధరాత్రి ప్రారంభమైన ఈ ఉత్సవాలు సోమవారం మధ్యాహ్నం వరకు కొనసాగాయి. భక్తులు చౌడేశ్వరిదేవి జ్యోతిని తలపై ఉంచుకుని మంగళ వాయిద్యాలకు లయబద్ధంగా నృత్యం చేస్తూ అమ్మవారిని భక్తిశ్రద్ధలతో స్మరించారు. అమ్మలగన్న అమ్మ శ్రీ చౌడేశ్వరి మాత అందరికి శుభాలు కలిగించాలని వేడుకున్నారు. దారివెంబడి భక్తులు కొబ్బరికాయలు కొట్టి మంగళహారతులు ఇచ్చారు. కొందరు భక్తులు కోళ్లు, మేకలు బలి ఇచ్చి తమ మొక్కులు తీర్చుకున్నారు. పలు చౌడేశ్వరి దేవి ఆలయాల్లో అమ్మవారికి శేష పూజా కార్యక్రమాలు నిర్వహించి ప్రత్యేక అలంకరణ చేశారు. కొన్ని ఆలయాల నిర్వాహకులు చౌడేశ్వరి దేవి ఉత్సవ మూర్తిని అలంకరించి పురవీధులలో అమ్మవారి నామస్మరణలతో గ్రామోత్సవాన్ని నిర్వహించారు. జ్యోతి ఉత్సవాలను తిలకించేందుకు జిల్లా నలుమూలల నుంచి పట్టణానికి చేరుకున్నారు. దేవాంగ సంక్షేమసంఘం ఆధ్వర్యంలో దేవాంగ పేటలోని జ్యోతి మండపంనుంచి 6 జ్యోతులను వెలిగించి ఉత్సవాలను చేశారు. విజయనగరం వీధి, శ్రీరాం నగర్‌తదితర ప్రాంతాల్లో అమ్మవారి ఉత్సవ మూర్తిని, జ్యోతులను వైభవంగా ఊరేగించారు. కార్యక్రమంలో దేవాంగ సంక్షేమ సంఘం అధ్యక్షుడు వుట్టి నాగశయనం, దేవాంగ కల్యాణమండప అధ్యక్షుడు చంద్రశేఖర సుబ్రహ్మణ్యం,కార్యదర్శిఈశ్వరయ్య, సుబ్బ రాయుడు,శివ, లక్ష్మీనారాయణ, వీరప్రసాద్, గిద్దలూరు గంగాజలంధర్, వీరమోహన్, వేణు గోపాల్ తదితరులు పాల్గొన్నారు. పట్టణంలోని రామేశ్వరం, వసంతపేట, శ్రీరాంనగర్, దొరసానిపల్లె తదితర ప్రాంతాల్లో చౌడేశ్వరిదేవి ఆలయాల్లో జ్యోతి ఉత్సవాలను జరిపారు.



# కార్తీకమాసం శ్రీ శ్రీ శ్రీ ముక్కంటి మల్లేశ్వర స్వామి శైవ క్షేత్రాలు భక్తులతో కిటకిట





**మైదుకూరు మేజర్ న్యూస్ :** మైదుకూరు మండలం చిన్నయ్య గారి పల్లి గ్రామ సమీపంలో ముక్కొండ నెలకొన్న ముక్కంటి మల్లేశ్వర స్వామి ఆలయంలో నాలుగవ సోమవారం ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించడం జరిగింది. చిన్నయ్య గారి పల్లి గ్రామ ప్రజలు ఆధ్వర్యంలో మంచినీటి వసతి మరియు ఏర్పాట్లు ఘనంగా జరిగాయి.అంగరంగ వైభవంగా శ్రీ శ్రీ శ్రీ ముక్కంటి మల్లేశ్వర స్వామితిరుణాలకార్తీకమాసం అంటేనే శైవ క్షేత్రాలు భక్తులతో కిటకిటలాడటంసహజం. అందులో చివరి సోమవారం కావడంతో కడపజిల్లా, మైదుకూరు మండలం, చిన్నయ్యగారి పల్లెసమీపంలోని ముక్కొండ క్షేత్రాన్ని వేలమందిభక్తులు స్వామి వారిని దర్శించుకున్నారు.ఉదయం అభిషేకం నిర్వహించి ప్రత్యేక పూజాకార్యక్రమాలు కొనసాగించారు. దాతల సహకారంతో ఉదయం నుండి సాయంత్రం వరకు నిర్విరామంగా అన్నదాన కార్యక్రమాలునిర్వహించారు. విజయ నగర సామ్రాజ్య కాలం నుండిప్రసిద్ధిగాంచిన కోలాటాలతో, భక్తుల శివనామ స్మరణతోముక్కొండ క్షేత్రం మారుమ్రోగింది.శ్రీ శ్రీ శ్రీ ముక్కంటి మల్లేశ్వర స్వామి చిన్నయ్యగారి పల్లె ముక్కొండ మెట్ల మార్గంకు గత నాలుగు సంవత్సరాలు గాచిన్నయ్య గారి పల్లె గ్రామ ప్రజల ఆధ్వర్యంలో ఇప్పటి వరకు దాదాపు 1200ం మెట్ల నిర్మాణం పూర్తి చేయడం జరిగింది.శ్రీ శ్రీ శ్రీ ముక్కంటి మల్లేశ్వర స్వామి చిన్నయ్యగారిపల్లెము క్కొండమెట్ల గుడిఅభివృద్ధికిసహాయం(సహాయం చిన్నదా పెద్దదా అని కదు) చేస్తున్న ప్రతి ఒక్కరికి చెన్నై గారి పల్లె గ్రామ ప్రజలు ధన్యవాదాలు తెలపడం జరిగింది.

# 30 వ రోజు బాబుష్యూరిటి - భవిశ్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే వరద



**ప్రొద్దుటూరు ప్రతినిధి మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టి బాబుష్యూరిటి భవిశ్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా 30వ రోజు మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి మండలంలోని గోపవరం పంచాయతీలో పాల్గొన్నారు. ఈ సంధర్భంగా ఆయన ఇంటింటికి తిరిగి తెలుగుదేశం పార్టీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల ముందస్తు మేనిఫెస్టోను వివరించారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన సూపర్‌సిక్స్ సంక్షేమ పథకాల యొక్క ముందస్తు మేనిఫెస్టోను వివరించి రాబోయే ఎన్నికలలో సైకిల్ గుర్తుకు ఓటేసి చంద్రబాబును ముఖ్యమంత్రిని చేయాలని కోరారు. అనంతరం ఆయన మాట్లాడుతూ టీడీపీ అధికారంలోకి వస్తే మహాశక్తి పథకం కింద 18సంవత్సరాలు నిండిన స్త్రీలకు ఆడబిడ్డ నిధి కింద నెలకు రూ.1500 అందచేస్తామని, అలాగే తల్లికి వందనం పథకం పేరుతో ఇంట్లో ఎంతమంది పిల్లలు చదువుతుంటే వారందరికి ఒక్కొక్కరికి ఏడాదికి రూ.15వేలు అందిస్తామన్నారు. అదేవిధంగా దీపం పథకం కింద ప్రతి కుటుంబానికి సంవత్సరానికి మూడు సిలిండర్లు ఉచితంగా అందిస్తామని తెలిపారు. మహిళలకు బస్సు ప్రయాణం ఉచితంగా టికెట్లేని ప్రయాణం అని, అలాగే నిరుద్యోగులకు యునగళం నిధి కింద నెలకు రూ.3వేలు అందిస్తామని చంద్రబాబు పేర్కొన్నారని తెలిపారు. ప్రజలందరు గమనించి రానున్న రోజుల్లో వైకాపా ప్రభుత్వానికి బుద్ధి చెప్పే రోజులు దగ్గరలో ఉందని, వచ్చే ఎన్నికల్లో టీడీపీ అధికారంలోకి రావడం తథ్యమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బచ్చలపుల్లయ్య, యువనాయకులు నంద్యాల కొండారెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మెన్ ఆసంరఘురామిరెడ్డి, ఇచ్చలప్రతాప్తో పాటు టీడీపీ నాయకులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# కార్తీక చివరి సోమవారం సందర్భంగా పూజలు



**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్ :** ప్రొద్దుటూరు పట్టణంలోని పెన్నానది తీరాన వెలసినరాజరాజేశ్వరీదేవిసమేతరామలింగేశ్వరస్వామి ఆలయంలో సోమవారం కార్తీక చివరి సోమవారం సందర్భంగా విశేష పూజలు నిర్వహించారు. రామలింగేశ్వరస్వామి, రాజరాజేశ్వరీ దేవి మూలవిరాట్టులకు ప్రత్యేక గో క్షీర, పంచామృత అభిషేకాలు, పుష్పాలంకరణ, విశేష పూజలు నిర్వహించారు. సాయంత్రంపెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొని కార్తీక దీపాలు సమర్పించారు.

# మాస శివరాత్రి హోమాలు

**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్ :** పట్టణ నడిబొడ్డున వెలసిన శ్రీ ఆగస్త్యేశ్వర స్వామి దేవస్థానంలో సోమవారం కార్తీక మాసశివరాత్రి మహా పర్వదినం సందర్భంగాతెల్లవారుజాముననుండిస్వామివారికిరుద్రఅభిషేకాలు, అమ్మవారికి కుంకుమార్చనలు, గణపతి నవగ్రహ రుద్ర హోమములు, కేదార నోములుతదనంతరంసాయంత్రంఆకాశదీపసేవస్వామీ వారికి అమ్మవార్లకు ఆర్జితకల్యాణకార్యక్రమాలుఈఓఅండ్‌అసిస్టెంట్ కమిషనర్ శంకర్ బాలాజీ, ఆలయచైర్మన్‌కొత్తమిద్దెరఘురామ్‌రెడ్డి,పాలకమండలిఆధ్వర్యంలో నిర్వహించారు.



# వైకాపా అరాచక పాలనకు రోజులు దగ్గరపడ్డాయి

– మదనపల్లె నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ గంగారపు స్వాతి



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** వైసిపి ప్రజాప్రతినిధుల స్వార్థ ప్రయోజనాలకు విశాఖపట్నం టైకూన్ కూడలి మూసివేసిన ప్రజలను ఇబ్బందులకు గరి చేయడం తగదని,శాంతి యుతంగా నిరసనకు విచ్చేసిన జనసేన పీఏసీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ ను పోలీసులు నిర్బంధించడం అప్రజాస్వామి కమంటూ ఆ పార్టీ మదనపల్లె నియోజకవర్గ ఇంఛార్జిగంగారపుస్వాతి ఆరోపించారు. సోమవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలోఆమె మాట్లాడుతూ విశాఖపట్నంలోని టైకూన్ కూడలిని ఆ ప్రాంత ఎంపీ సత్యనారాయణ తన స్వార్థ ప్రయోజనాల కోసం నెలరోజులుగా మూయించారన్నారు.దాంతో వాహనాల రాక పోకలు స్తంభించి,ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు చెప్పారు.అయితే కూడలిని తెరిపించే క్రమంలో నాదెండ్ల మనోహర్ సోమవారం నిరసన వ్యక్తం చేసేందుకు వెళుతుండగా,స్థానిక పోలీసులు ఆయన్ను అదుపులోకి తీసుకుని సమీపంలోని హొటల్ లో నిర్బంధించారన్నారు.ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నించే అధికారం ప్రతిపక్షాలకు ఉందన్నారు.కానీ ప్రతిపక్షాల గొంతు నొక్కడమే లక్ష్యంగా వైసీపీ ప్రభుత్వం పనిచేస్తోందని మండిపడ్డారు.మనోహర్ ను బేషరతుగా విడుదల చేయకపోతే ఆందోళన కార్యక్రమాలనుఉధృతంచేస్తామని ఆమె హెచ్చరించారు.అనంతరం ఉమ్మడి చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శిజంగాల శివరామ్ రాయల్ మాట్లాడుతూ ప్రభుత్వ స్థలాలను కబ్జా చేయడం, రహదారులను మూసి వేయించడం వైసీపీ నాయకులకు అలవాటుగా మారిందన్నారు.కూడలి మూతతో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతుంటే ప్రభుత్వం పట్టించుకోకపోవడం దారుణమన్నారు. ప్రజా సమస్యలపరిష్కారమే ధ్యేయంగా జనసేన పోరాటం చేస్తున్నట్లువివరించారు.పోలీసులు వాస్తవాలు గ్రహించినాదెండ్ల మనోహర్ ను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.లేకుంటే జనసేన కార్యకర్తల ఆగ్రహానికి గురికాక తప్పదని జగన్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్ర మంలో టౌన్ ప్రెసిడెంట్ నాయని జగదీష్,రూరల్ మండల అధ్యక్షులు గ్రానైట్ బాబు,రెడ్డెమ్మ, నవాజ్,లవన్న, పవన్,శంకర,జనార్దన్,కార్తీక్,దినకర్ పాల్గొన్నారు

# 3 వేల కిలోమీటర్ల మైలురాయి చేరుకున్న యువగళం పాదయాత్ర

– పి.సురేంద్ర యాదవ్ ఆధ్వర్యంలో సంబరాలు



**కురబలకోట,మేజర్ న్యూస్ :** మాజీ మంత్రి,యువనేత నారా లోకేష్ చేపట్టిన యువగళం చరిత్ర సృష్టించడానికి ఒడిఒడిగా అడుగులు వేస్తోందని టిడిపి రాజంపేట పార్లమెంట్ బీసీ సెల్ అధ్యక్షులు పి.సురేంద్ర యాదవ్ పేర్కొన్నారు.ఇందులో భాగంగా సోమవారం అంగళ్లలోని టిడిపి కార్యాలయం వద్ద నాయకులతో కలిసి సంబరాలు చేసుకున్నారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పి.సురేంద్ర యాదవ్ మాట్లాడుతూ యువగళం పాదయాత్ర 219 రోజులకు 3000 కిలోమీటర్ల పాదయాత్ర పూర్తి చేయనున్న యువనేత నారా లోకేష్ కు శుభాకాంక్షలు తెలిపారు.అధికార పార్టీ పాదయాత్రకు ఎన్ని అడ్డంకులు సృష్టించినా వాటిని దాటుకుంటూ దిగ్విజయంగా ముందుకు సాగుతుందని,ఇది పార్టీ శ్రేణులకు నూతనోత్తేజాన్ని ఇంటిదన్నారు.ఇదే స్ఫూర్తితో వచ్చే శాసనసభ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అఖండ విజయం సాధించబోతోందని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో రాజంపేట పార్లమెంటు తెలుగు యువత ప్రధాన కార్యదర్శి ఆయుబ్ బాషా,శివకుమార్,మోహన్ రెడ్డి,జీవ రత్న,బాలక్రిష్ణ రెడ్డి,శంకర్ రెడ్డి,ఆలం వల్లి తదితరులు పాల్గొన్నారు.